నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 26, మే 2023 16 పేజీలు


## నేడు మిర్యాలగూడలో మంత్రుల పర్యటన



16 లో..

# ఫర్టిలైజర్స్‌పై నిఘా ఎక్కడ




- అధిక ధరలకు పత్తివిత్తనాల అమ్మకం
- పోలీస్,వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం
- తూతూ మంత్రంగా తనిఖీలు

**చింతపల్లి, ప్రభాతవార్త :** నకిలి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, నకిలిల పేరుతో వ్యాపారం చేసి రైతులను మోసం చేస్తే ఉపేక్షించేదిలేదన్న అధికారులు నాణ్యమైన పత్తి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తున్నా పట్టించుకోవడంలేదని, ఈతతంగం అంతా అధికారుల పర్యవేక్షణలోనే కొనసాగుతున్నదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చింతపల్లి మండలంలోని ఫర్టిలైజర్స్ షాపులలో నాణ్యమైన పత్తి విత్తనాలు ఎంఆర్‌పి ధరలకంటే అధికంగా వక్రయిస్తున్నారు. యుఎస్7067విత్తనాల ప్యాకెట్‌పై853 రూపాయలు ఉండగా 1800నుండి 2000రూపాయలకు విక్రయిస్తున్నారు. ఎంఆర్‌పి ధరలకు విక్రయించాల్సిన పత్తి విత్తనాలు అధికధరలకు విక్రయిస్తున్నా 2లో...

# ఫలితాలు వచ్చినా అందని ప్రతిఫలం



- ఎండను సైతం లెక్కచేయక మూల్యాంకనానికి హాజరు
- నెల రోజులుగా లెక్చరర్ల ఎదురుచూపులు

**నడిగూడెం, మే 25 ప్రభాతవార్త :** విద్యార్థులకు విద్యాభోదన చేయడం మొదలుకుని పరీక్షల నిర్వహణ, జవాబు పత్రాల మూల్యాంకనం, సకాలంలో ఫలితాల విడుదలకు ఒక వైపు ప్రభుత్వ, మరో వైపు ప్రైవేట్ లెక్చరర్లు నిరంతరం కృషి చేశారు. మార్చి 15 నుండి 29 వరకు ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు జరిగాయి. ఒక వైపు పరీక్షలు జరుగుతుండగానే మరో వైపు జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభమైంది. మార్చి 24 నుండి ఏప్రిల్ 20 వరకు వివిధ సబ్జెక్టులకు సంబంధించి జవాబు పత్రాల మూల్యాంకనాన్ని లెక్చరర్లు యుద్ధ ప్రాతిపదికపై పూర్తిగావించారు. ఎండను సైతం లెక్క చేయకుండా అధికారుల ఆదేశాలు ధిక్కరించకుండా ఆయా సబ్జెక్టుల లెక్చరర్లు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం మూల్యాంకనం చేశారు. ఒక దశలో తీవ్ర ఎండలకు కొందరు లెక్చరర్లు జవాబు పత్రాల మూల్యాంకనానికి వెళ్లలేదు. దీంతో ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారులు మూల్యాంకనానికి హాజరు కాని 2లో...

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- తెలంగాణ పండుగకు
- 105 కోట్ల నిధులు విడుదల
- కలెక్టర్ల కాన్షరెన్స్‌లో సీఎం కేసీఆర్
- కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న
- కలెక్టర్ పమేలా సత్పతి,
- రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహాన్

16లో...






# ఫలితాలు వచ్చినా అందని ప్రతిఫలం

మొదటి పేజీ తరువాయి

లెక్చరర్లకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేశారు. మెడికల్ సర్టిఫికెట్స్‌ను అందజేసిన ఒకరిద్దరిని మినహాయిస్తే మిగిలిన వారంతా మూల్యాంకనానికి రావాల్సిందిగా ఆదేశించారు. అధికారుల ఆదేశాల ప్రకారం ఎండను పక్కకు పెట్టి క్యాంపుకు వెళ్లి జవాబు పత్రాలను సకాలంలో మూల్యాంకనం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో మూల్యాంకనం చేసే క్యాంపు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేశారు. సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్, అతిథి లెక్చరర్లంతా నల్లగొండలో నిర్వహించిన ఇంటర్ మూల్యాంకనానికి హాజరయ్యారు. నిత్యం ఆయా ప్రాంతాల నుండి నల్లగొండకు వెళ్లి తిరిగి రాత్రికి ఇంటికి చేరుకునే వారు. ఈ నేపథ్యంలో జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి నెల రోజులు గడిచింది. ఫలితాలు ఈ నెల 9న ప్రకటించారు. ఫలితాలు ప్రకటించి 10 రోజులు దాటినప్పటికీ నేటికీ లెక్చరర్లకు అందజేసే రెమ్యునరేషన్ ఇవ్వలేదు. దీంతో వారు రెమ్యునరేషన్‌కై ఎదురుచూస్తున్నారు. ఒక్కొక్క జవాబు పత్రం మూల్యాంకనం చేసినందుకు రూ. 23.06 చెల్లించే విధంగా ఇంటర్ బోర్డు అధికారులు నిర్ణయించారు. రోజుకు ఒక్కొక్క లెక్చరర్ 30 జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి ఇంటికి వచ్చేవారు. డిఎ కూడా రోజుకు రూ. 703 చెల్లించేలా నిర్ణయించారు. నేటికీ రెమ్యునరేషన్ తమ ఖాతాల్లో జమ కాలేదని పలువురు లెక్చరర్లు పేర్కొన్నారు. వీరితో పాటు అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్స్, స్ట్రాంగ్ రూమ్ ఆఫీసర్స్, సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్, చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్, స్క్రుటినైజర్స్ మూల్యాంకనం క్యాంపులో పనిచేశారు. ఇందులో అధికారులకు రోజుకు రూ. 800 డిఎ చెల్లించాల్సి ఉంటుంది. వారికి కూడా ఇంత వరకు రెమ్యునరేషన్ అందలేదు. లెక్చరర్స్‌తో పాటు వారికి కేటాయించిన విధులను వారు నిర్వహించారు. గతంలో మూల్యాంకనం అవగానే వెంటనే రెమ్యునరేషన్ చెల్లించే వారు. క్యాంపు అవ్వగానే ఇచ్చేవారు. గత సంవత్సరం లెక్చరర్స్, ఇతర అధికారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రెమ్యునరేషన్ జమ చేశారు. ఈ సంవత్సరం కూడా వారి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని వివరాలు తీసుకుని నేటికీ జమ చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కళాశాలల్లో లెక్చరర్స్‌కు వేసవి సెలవుల్లో వేతనాలు ఉండవు. మూల్యాంకనం చేసినందుకు వచ్చిన రెమ్యునరేషన్‌పైనే ఆధారపడ్డారు. అవి కూడా నెల రోజులుగా రాకపోవడంతో ఎదురుచూస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వ కళాశాలల్లో పనిచేసే లెక్చరర్స్, అతిథి లెక్చరర్స్ కూడా ఈ మూల్యాంకనానికి వెళ్లారు. అతిథి లెక్చరర్స్‌కు కూడా వేసవి సెలవుల్లో వేతనాలు ఇవ్వరు. దీంతో వారు కూడా అవస్థలు పడుతున్నారు. ఎన్నోసార్లు ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం క్యాంపుకు వెళ్లాము కానీ రెమ్యునరేషన్ చెల్లింపు విషయంలో ఇంత వరకు ఎప్పుడూ ఆలస్యం జరగలేదని పలువురు లెక్చరర్లు అంటున్నారు. మూల్యాంకనానికి హాజరైన లెక్చరర్లు, ఇతర అధికారుల వారి బ్యాంకు ఖాతాల నెంబర్‌ల వివరాలు కూడా ఇంటర్ బోర్డు అధికారులకు పంపారు. తమకు షోకాజ్ నోటీసులు జారీ చేసి మూల్యాంకనానికి పిలిపించి నేటికీ రెమ్యునరేషన్ ఇవ్వకపోవడం అన్యాయమంటున్నారు. ఇంటర్ ఫలితాలు సకాలంలో విడుదల కావడానికి తామెంతో కృషి చేశామన్నారు. తమ ఇబ్బందులను గుర్తించి వెంటనే రెమ్యునరేషన్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పలువురు లెక్చరర్లు అధికారులను కోరుతున్నారు.

# మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

## ఆత్మీయ సమ్మేళన సభకు భారీగా తరలిరావాలి

### నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి



వేములపల్లి, మే 25 ప్రభాతవార్త : వేములపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయితీ కార్యాలయంతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు నేడు వేములపల్లి మండల కేంద్రానికి విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, విద్యుత్ శాఖామంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిల పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎంఎల్‌శ్రీ నల్లమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్‌ఎస్‌పి క్యాంపు గ్రౌండ్ రాజీవ్ స్టేడియంలో నిర్వహించనున్న భారతీయ రాష్ట్ర సమితి నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో మండలానికి చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఫర్టిలైజర్స్‌పై నిఘా ఎక్కడ...

మొదటి పేజీ తరువాయి

మండల వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తుండటంపై మండలంలో సర్వత్రా చర్చగా మారింది. పోలీస్ స్టేషన్‌వారిగా వ్యవసాయ అధికారులతో సమన్వయంతో విస్తృతంగా పర్యటించి వి త్తనాలు ,ఎరువుల షాపులను తనిఖి చేయాలని జిల్లా అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తూ ,ఆదేశాలను సైతం లెక్కచేయకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలన్న సందిగ్ధంలో రైతులు ఉన్నారు. సీజన్ పరిస్థితులను అవకాశంగా తీసుకుని మండలంలో కొందరు ఫర్టిలైజర్స్ యజమానులు రైతులను దోపిడీ చేస్తూ అధిక ధరకు మందులను , విత్తనాలను అమ్ముతూ ఇదేమిటని అడిగిన రైతును ఇష్టం అయితే తీసుకో, మాకు ఇష్టంవచ్చిన ధరలకు విక్రయిస్తామని అంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. అన్నదాతలకు అండా నిలిచి విత్తనాలు అక్రమంగా నిల్వ చేస్తూ అధిక ధరకు విక్రయిస్తున్నవారిపై జిల్లా అధికారులు నిఘా పెట్టాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అదేవిదంగా చింతపల్లి మండలంలోని ఫర్టిలైజర్స్ షాపులలపై చర్యలు తీసుకోవాలని మండల రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఏవో రామలింగేశ్వర్‌రావు వివరణ:**
రైతులకు నకిలివిత్తనాలుగాని, నాసిరకం ఎరువులు విక్రయించినా, అధిక ధరలకు విత్తనాలు విక్రయిసేనత వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం.అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తున్నట్లు మా దృష్టికి రాలేదు.అవిషయంపై మాకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు.అధిక ధరలకు విక్రయించినా, నకిలి ఎరువులు, విత్తనాలు విక్రయించినా మాకుగాని, పోలీస్ అధికారులకుగాని ఫిర్యాదు చేయవచ్చు.

**బొడ్డు మహేష్ రైతు:**



మండలంలో పత్తి విత్తనాలు వివిద రకాల మందులు అధిక ధంలకు అమ్ముతున్నారు. వ్యవసాయ అధికారులకు తెలిసికూడా తెలియనట్టు వ్యవహరిస్తున్నారు. వారి స్వలాభం కోసం రైతులను ఇబ్బంది పెట్టడం బాధాకరం.జిల్లా అధికారులు స్పందించి న్యాయం చేయాలి. పంటకు సంబందించిన ఇన్సూరెన్స్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసి పంట నష్టం జరిగితే రైతుకు సకాలంలో పరిహారం అందేలా చర్యలు చేపట్టాలి.

**ఏరుకొండ సైదులు రైతు:**



సీజన్ పరిస్థితులను అవకాశంగా తీసుకుని మండలంలో కొందరు ఫర్టిలైజర్స్ యజమానులు రైతులను దోపిడి చేస్తున్నారు.వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలి.

**శివర్ల రమేష్ రైతు:**



మండలంలోని వ్యవసాయ అధికారులు కనుసన్నలలోనే ఫర్టిలైజర్స్, సీడ్స్ అధిక ధరకు అమ్ముతున్నారు. ఎంఆర్‌పి కంటే వెయ్యి రూపాయలు అధికంగా 7067 ను బ్లాక్ మార్కెట్ చేసి రైతులను మోసగిస్తున్నారు. దీర్ఘకాలికంగా ఒక వ్యవసాయ అధికారి మండలంలో తిష్ట వేసుకుని కూచోవడంతో ఫర్టిలైజర్ షాప్ యాజమాన్యాలతో స్నేహభావం పెరిగి వారిపై పటిష్ట నిఘా పెట్టడంలేదు.

# మంత్రుల పర్యటన సభ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



మఠంపల్లి మే 25 ప్రభాతవార్త : నేడు మండలంలో జరగనున్న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి విచ్చేస్తున్న మంత్రుల కార్యక్రమం జరగనున్న సభప్రాంగణాన్ని గురువారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరిశీలించారు. ఆతీ ్మయ సమ్మేళనానికి రానున్న పార్టీ కార ్యకర్తలు, నాయకులు కూర్చునేందుకు వీలుగా సభాప్రాంగణం ఏర్పాటు, వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సభకు విచ్చేయు వారికి ఎటువంటి అసౌకర ్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట బిఆర్‌ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు గుండా బ్రహ్మారెడ్డి, ఎంపిపి ము డావత్ పార్వతి కొండానాయక్, జడ్‌పిటిసి జగన్‌నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ ్చయ్య, ధరావత్ నవీన్‌నాయక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ప్రజాప్రతినిధుల సభ జయప్రదం చేయాలి



కట్టంగూర్, మే 25 ప్రభాతవార్త

ఈనెల 30న నల్లగొండ ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్ నిర్వహించనున్న మాజీ ప్రజాప్రతినిధుల సభ జయప్రదం చేయాలని మాజీ ప్రజాప్రతినిధుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బీరెల్లి రామచంద్రయ్య అన్నారు. గురువారం కట్టంగూర్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ప్రజాప్రతినిధుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. సభకు మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ।విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మండల అధ్యక్షులు ముప్పిడి యాదయ్య, మాజీ ప్రజాప్రతినిధులు గడుసు శంకర్ రెడ్డి, రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, ఊట్కూరి శంకర్, గజ్జి రవి, గోదల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

## మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం



కట్టంగూర్, మే 25 ప్రభాతవార్త : దైవ చింతననే ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత చేకూరుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో నిర్వహించిన కనకదుర్గమ్మ, ముత్యాలమ్మ తల్లి పండుగకు ఆయన హాజరయ్యారు. ఈసందర ్భంగా వీరేశం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాభివృద్ధికి తనవంతుగా రూ.1లక్షను విరాళంగా దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ ఎంపిపి కొండ లింగస్వామి, మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహా, మర్రి రాజరత్నం, గోశిక అంజన్‌కుమార్, కనకాల కేశవులు, నల్లా లింగస్వామి, సురిగి రమేష్, గుండమల్ల లక్ష్మణ్, పరమేష్, మంగ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కొండేటి కుటుంబ సభ్యులకు పరామర్శ



మఠంపల్లి మే 25 ప్రభాతవార్త : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన కొండేటి బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కుటుంబానికి అండగా ఉంటానని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు భూక్య మంజునాయక్, సింగారపు సై దులు, ఎల్లారెడ్డి, కుటుంబసభ్ యులు ఉన్నారు.

# ఎంసెట్ ఫలితాలలో రేస్ ర్యాంకుల పంట

కోదాడ రూరల్, మే 24 (ప్రభాతవార్త)



తెలంగాణ ఎంసెట్ ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి, మెడికల్ అకాడమీ విద్యార్థులు ర్యాంకుల పంట పండించారు. ఎంసెట్ బైపిసి విభాగంలో కళాశాలకు చెందిన కె. హరిణి 884వ ర్యాంకు, డి. మేఘన 1745, సయ్యద్ మదిహ 2382, వై. సాయిశ్రీ 5187, జి. కీర్తన 6544, ఎస్‌కె జార 9362వ ర్యాంకు సాధించారు. అదే విధంగా ఎంసెట్ ఇంజినీరింగ్ విభాగంలో కె. మహాలక్ష్మి 1523వ ర్యాంకు, సాయి నికితరెడ్డి 2024, ఉయ్యాల అక్షర సమైక్య 2191, ఉస్తేల సుభేష్‌రెడ్డి 2414, విజిత రోహిణి 2524, ప్రవళిక 2771వ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల స్థాయిలో తెలంగాణ ఎంసెట్ ఫలితాలలో రేస్ కళాశాల విద్యార్థులు అత్యున్నతమైన ర్యాంకులు సాధించారని, రాష్ట్ర, జాతీయ స్థాయి ఇంజనీరింగ్, మెడికల్ విభాగంలో ప్రతి సంవత్సరం అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ ర్యాంకులు సాధిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని భవిష్యత్‌లో ఇంకా అత్యుత్తమ ఫలితాలు సాధించుటకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రా ్యంకుల సాధనలో కృషి చేసిన అధ్యాపకులను, విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె. కృష్ణారావు, కళాశాల డీన్ ఆర్‌కె, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నడిగూడెం, మే 25 (ప్రభాతవార్త)



ఈ నెల 27న మండల కేంద్రమైన నడిగూడెంలో 57 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు ఎంపిపి యాతాకుల జ్యోతిమధుబాబు గురువారం స్థానికంగా విలేకరులకు తెలిపారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఈ చెక్కులను అందజేస్తారన్నారు. అదే విధంగా 16 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి పథక చెక్కులను పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి

నడిగూడెం, మే 25 (ప్రభాతవార్త)

ప్రతి రైతు అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలని సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నాలుగు రోజుల పాటు రైతు చైతన్య యాత్ర చేపట్టి ఆయన రైతులకు అవగాహన కల్పించారు. వచ్చే వానాకాలంలో రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలన్నారు. రోజు రోజుకు రసాయనాల వినియోగం పెరిగి భూసారం దెబ్బతింటుందన్నారు. గాలి, నీరు కూడా కలుషితమవుతుండడంతో భయంకరమైన జబ్బులు వ్యాపిస్తున్నాయన్నారు. రైతులు తమ కుటుంబ అవసరాల నిమిత్తం అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ భూమి లేని వారు ఇళ్లల్లో ఖాళీగా ఉన్న స్థలాల్లో కూరగాయల తోటలను సాగు చేయాలని వివరించారు. రైతుల సందేహాలను నివృతి చేశారు.

## దొంతగాని సత్యనారాయణ రాములమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిట్‌ల పంపిణీ

కోదాడ రూరల్, మే 24 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో జ్వరాలతో అల్లాడుతున్న కుటుంబాలకు ఆసరా కోసం దొంతగాని సత్యనారాయణ రాములమ్మ ఫౌండేషన్ ఆధ్వర ్యంలో వారి కుమారులు దొంతగాని అప్పారావు ఆధ్వర్యంలో కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జిల్లా బోసు బాబు మాట్లాడుతూ గ్రామంలో అనేక మంది విషజ్వరాల బారిన పడి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దొంతగాని అప్పారావు దృష్టికి తీసుకెళ్లడంతో మానవత్వంతో హైద్రాబాద్ నుండి వచ్చి గ్రామంలో సహాయ సహకారాలు అందజేస్తున్నారని తెలిపారు. అనంతరం దొంతగాని అప్పారావు మాట్లాడుతూ విష జ్వరాల నివారణకు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు. విష జ్వరాల బారిన పడిన వారి ఆరోగ్యం కుదుటపడేందుకు పండ్లు, బ్రెడ్, ఖర్జూరాలు, ఓఆర్‌ఎస్‌లు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులురాలు వెలది పద్మావతి, నాయకులు వీరబాబు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్‌గా శౌంటి పరశురాములు

మునగాల, మే 25 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని రేపాల గ్రామంలో గురువారం ఆంజనేయస్వామి దేవాలయం నూతన చైర్మన్‌గా శౌంటి పరశురాములుగౌడ్, కమిటీ సభ్యులుగా బత్తుల లింగరాజు, గడ్డం కరుణాకర్‌రెడ్డి, చెవుల సునీత, గడ్డం వెంకటరెడ్డి, మేక నరేందర్‌రెడ్డిలను గ్రామ పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ శౌంటి పరశురాములు మాట్లాడుతూ గ్రామంలో పెద్దల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సాయి కృష్ణమాచార్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పల్లి ఆదిరెడ్డి, తాడువాయి సొసైటీ డైరెక్టర్ గండు వరమ్మ, గండు నాగమణి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాముల రాఘవేందర్, గడ్డం సురేందర్‌రెడ్డి, శౌంటి శ్రీను, సంగిశెట్టి నాగరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మంజూరు చేసిన పెన్షన్ రద్దు చేయడం సరి కాదు

నడిగూడెం, మే 25 (ప్రభాతవార్త)



అంగ వైకల్యం కింద మంజూరు చేసిన పెన్షన్‌ను రద్దు చేయడం సరైంది కాదని కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. నడిగూడెం గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఇస్మాయిల్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా గురువారం ఆమె ఇస్మాయిల్‌ను పరామర్శించారు. ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వికలాంగుల కోటాలో పెన్షన్ మంజూరు కాగా ఒక నెల ఫించన్ కూడా తీసుకున్న అనంతరం తిరిగి రద్దు చేశారని ఆయన పద్మావతిరెడ్డికి తెలిపారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులందరికీ పెన్షన్లు ఇచ్చేలా అధికారులు చూడాలని, నిజమైన లబ్ధిదారులను నిర్లక్ష్యం చేయవద్దని పద్మావతిరెడ్డి పేర్కొన్నారు. న్యాయం జరిగేలా చూస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, రియాజ్, లింగరాజు, చారి, విజయ్, వంశీ, శ్రీకాంత్, శ్రీరామ్, దినేష్, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్‌గూడలో ఉచిత కంటి వెలుగు శిబిరం


బీబీనగర్, మే 25 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డిలు అన్నారు. మండలంలోని రహీంఖాన్‌గూడలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని గురువారం వారు ప్రారంభించారు. కార్యక్రంలో సర్పంచు మంచాల రవికుమార్, వార్డు సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

కోదాడ టౌన్, మే 25 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(327) ముఖ్య ఉపాధ్యక్షులుగా ఆవోపా జిల్లా ప్రధాన కార్యదర్శి కందిబండ వెంకటేశ్వరరావు ఎన్నికైన సందర్భంగా గురువారం పట్టణంలోని శ్రీనివాసనగర్ ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరుకుళ్ల చెన్నకేశవరావు, ఆవోపా పట్టణ ఈసీ మెంబర్ కొండ్లె రవికుమార్, యాదా ఉపేందర్‌రావు, పోలిశెట్టి బ్రహ్మం, యాదా సుధాకర్, ఆగిరు మధు, బొడ్డ ప్రసాద్, బొడ్డ సాయి, కాశంగి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు విప్లకుంట్ల జగన్‌మోహన్‌రెడ్డి

కోదాడ టౌన్, మే 24 (ప్రభాతవార్త)



పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యులు విప్లకుంట్ల జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శ ప్రాయుడని పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు వక్కవంతుల నాగార్జున అన్నారు. గురువారం పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమానికి పబ్లిక్ క్లబ్ కార్యవర్గం, పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి మృతి పబ్లిక్ క్లబ్‌తో పాటు సమాజానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ కార్యదర్శి వల్లూరి రాం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చింతలపాటి శ్రీనివాసరావు, సిహెచ్. లక్ష్మీ నారాయణరెడ్డి, చిన్నపరెడ్డి, బొల్లు రాంబాబు, యలగందుల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు మురిగిపోయిన కోడిగుడ్డు లాంటి వారు: కంచర్ల

*నల్లగొండ టౌన్, మే 24 ప్రభాతవార్త*

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 50 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తామని చెబుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు రూ. 2 వేల నోటు రద్దు అయిన మాదిరిగానే రద్దవుతారని, అలాంటి నాయకులు మురిగి పోయిన కోడిగుడ్డులాంటి వారని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న ఐటి హబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన చివరి రక్తపు బొట్టు వరకు నల్లగొండ అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. ముఖ్య మంత్రులకు చెవిలో చెప్పి ఐటీ హబ్ తెస్తామని చెప్పిన గత పాలకుల మాటలు నీటి మూటలే అయ్యాయని విమర్శించారు. సెప్టెంబర్ నెలలో ఐటి హబ్, మరో ఆరు నెలల్లో మెడికల్ కళాశాలను ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. గతంలో అభివృద్ధి లేక నిర్లక్ష్యంగా మారిన నల్లగొండపై సీఎం కేసిఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి రూ. 1200 కోట్లతో అభివృద్ధికి పూనుకున్నారని వివరించారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్స వానికి జూన్ రెండవ వారంలో మంత్రి కెటిఆర్ నల్లగొండకు రాబోతున్నారని వెల్లడించారు. 20 ఏళ్ళ ఎమె ్మల్యేగా ఉన్నా అభివృద్ధి చేయకుండా ఇప్పుడేమో కళ్లు లేని వారిలా అభివృద్ధి ఎక్కడ జరిగిందని అంటున్నారని దుయ్యబట్టారు. గత ఎన్నికల్లో లక్ష ఓట్లతో గెలుస్తామన్న నాయకుడిని 25 వేల ఓట్లతో ఓడించారని ఎద్దేవా చేశారు. నల్లగొండకు ఐటి హబ్ అనేది ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అని, ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిల సహకారంతో నల్లగొండకు ఐటి హబ్ మంజూరు అయిందని, ప్రస్తుతం ఐటి హబ్ నిర్మాణ పనులు 90 శాతం పూర్తి అయ్యాయన్నారు. దీంతో జిల్లా యువత చాలా సంతోషంగా ఉందన్నారు. తమకు స్థానికంగానే ఐటి ఉద్యోగాలు వస్తాయని హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే 16 కంపెనీలు తమ బ్రాంచ్‌లు నెలకొల్పుతామని ఒప్పందం చేసుకున్నాయన్నారు. మెడికల్ కళాశాల భవనం కూడా దాదాపుగా పూర్తి కావస్తుందన్నారు. నల్లగొండలో గులాబి జెండా ఎగిరిన తరువాత నల్లగొండ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయన్నారు. నల్లగొండను నందనవనంగా తీర్చిదిద్దామని, నల్లగొండలో అభివృద్ధి చేసిన రోడ్లు, జంక్షన్‌లను చూసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారని తెలిపారు. జూన్ మొదటి వారంలో ఐటి శాఖ మంత్రి కెటిఆర్ నల్లగొండలో రూ. 139 కోట్లతో చేపట్లు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేస్తారని తెలిపారు. పూటకో మాట రోజుకో పార్టీ మారే కోమటిరెడ్డి సోదరులను ఎవ్వరూ నమ్మరన్నారు. సోషల్ మీడియాలో కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, ప్రజలకు అన్నీ తెలుసునని నాపై అభాండాలు వేసే వాళ్లకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, నిరంజన్‌వలి, కటికం సత్తయ్యగౌడ్, కరీంపాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, భోనగిరి దేవేందర్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరంలో వైద్య సిబ్బందికి ఘన సన్మానము

*చౌటుప్పల్, మే 25 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 19వ వార్డులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు గాను మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ వైద్యులు, వైద్య సిబ్బందిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా॥రాజశేఖర్, పద్మ, డిఇఓ స్వామి, ప్రణతి, వరకుమారి, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

## వైన్ డైన్ సైన్‌లతో కెసిఆర్ పాలన

*నల్లగొండ టౌన్, మే 24 ప్రభాతవార్త*

రాష్ట్రంలో వైన్ డైన్ సైన్‌లతో కెసిఆర్ పాలన అవినీతి, విధ్వంసకర పరిపాలన చేస్తున్నారని వరంగల్ మాజీ ఎంపి రవీంద్రనాయక్ సెటైర్లు వేశారు. గురువారం పట్టణంలోని మనోరమ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతే రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్నా అవినీతి విలయతాండవం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కాగితాలకే పరిమితమైందన్నారు. వాస్తవానికి 50 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం అవినీతిపై కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 26 లక్షల కోట్ల బడ్జెట్ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని దానిలో సగం కెసిఆర్ కుటుంబ సభ్యులు దోచుకున్నారని విమర్శించారు. రాష్ట్ర గవర్నర్ కెసిఆర్ అవినీతిపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపించి కెసిఆర్ అవినీతిపై కేంద్ర నిఘా సంస్థలకు అప్పజెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళిత బంధు లబ్దిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడిన ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి ఎందుకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

## గొర్రెలకు నగదు బదిలీ చేయాలని డిమాండ్

*నాంపల్లి, మే 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామంలో గురువారం బిజెపి 297వ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీ అధ్యక్షుడు వల్లపు కోటేష్ యాదవ్ మాట్లాడుతూ గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కురుమ సోదరులకు ఇచ్చిన మాట ప్రకారం గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నికలకు ముందు అకౌంట్‌లో నగదు వేసి అకౌంట్లు ఫ్రీజ్ చేయడం జరిగిందన్నారు. లేని పక్షంలో గొల్ల కురుమ సోదరులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు జక్కల శివ యాదవ్, జక్కల హరికృష్ణ, కనేవోని ప్రవీణ్ యాదవ్, బొమ్ము శివ యాదవ్, ముక్కముల వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు ఐక్యతను చాటుకోవాలి

*చౌటుప్పల్, మే 25 ప్రభాతవార్త*



పద్మశాలీల ఐక్యను చాటుకుంటూ పద్మశాలీల సమస్యలను పరిష్కరించుకునేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని నల్లగొండ చేనేత సంఘాల అసోసియేషన్ చైర్మన్ కందగట్ల భిక్షపతి అన్నారు. స్థానిక శివభక్త మార్కండేయ స్వామి ఆవరణలో చౌటుప్పల్ పద్మశాలి అనువంశిక సంగం అధ్యక్షులు గోశిక స్వామి అధ్యక్షతన పద్మశాలి సంఘం సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి వర్కింగ్ ప్రసిడెంట్ చిరందాసు ధనుంజయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ జూన్ 1న భువనగిరిలో నిర్వహించే పద్మశాలీల సమావేశానికి అధిక సంఖ్యలో తరలి రావా లన్నారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంజి జనార్ధన్, గుర్రం నర్సింహా, మార్కండేయ దేవస్థాన చైర్మన్ గోశిక నర్సింహా, గుర్రం పాండురంగం, గోశిక పురుషోత్తం, తడక సురేఖ, బడుగు సావిత్రి, వల్లకాటి మురళీధర్, బాల్యం వెంకటాచలపతి, బడుగు జయప్రకాష్, సుంకి రవి, కర్నాటి జనార్ధన్, జెల్లా రమేష్, గంజి వెంకటేశం తదితరులున్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపిపి సుధాకర్‌గౌడ్


*బీబీనగర్, మే 25 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం చిన్నరావులపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హెచ్‌ఎండిఎ నిధుల నుంచి చేపట్టిన అండర్‌గ్రౌడ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో గురువారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ పర్యటించి పనులను పరిశీలించారు. అదే విధంగా ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మంజూరు చేసిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, సర్పంచు బక్కన బాలమని దేవదాసు, ఉప సర్పంచు బద్దం శేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులున్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవ వేడుకలు

*బీబీనగర్, మే 25 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ లింగ బస్వేశ్వర స్వామి వారి ధ్వజ స్థంభ ప్రతిష్టాపన, శ్రీ మారెమ్మ, పోచమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలను గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిధిగా జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ చైర్మన్ బసవారెడ్డి, గూడూరు సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి సందిగిరి బసవయ్య, మాజీ మార్టెక్ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్‌రెడ్డి, నేమురగొమ్ముల బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పాండు తదితరులున్నారు.



## వేములపల్లి మండల సమస్యలు పరిష్కరించాలి

*వేములపల్లి, మే 25 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయితీ భవనం ప్రారంభించడానికి విచ్చేయుచున్న రాష్ట్రమంత్రులు మండలంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలకేంద్రంలో అద్దంకి-నార్కెట్‌పల్లి రోడ్డుపై సర్వీసు ఏర్పాటు చేయాలని, ఎన్ఎస్‌పి క్యాంపు సమీపంలో ప్రమాదాలను అరికట్టేందుకు బ్రిడ్జి నిర్మించాలని మండలంలోని మొల్కపట్నం గ్రామంలో 2018లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. శెట్టిపాలెం-భీమారం పనులు చేపట్టి 8ఏళ్లు గడిచినా ఇప్పటికే పూర్తిచేయలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సల్కునూరు నుంచి బొమ్మకల్ ఎక్స్ రోడ్డు వయా మంగాపురం రోడ్డు విస్తరణ సల్కునూరు నుంచి తోపుచర్ల కంకరరోడ్లను మెటల్ రోడ్డుగా చేస్తానన్న ఎంఎల్ఏ మాటలు నీటి మూటలుగా మిగిలి పోయయన్నారు. మండలంలో 3 ఎస్‌సి కమ్యూనిటీ హాళ్లనిర్మాణాల వాగ్దానం నెరవేర్చలేని అధికార పార్టీ ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదని ఆరోపించారు. ఈసమావేశంలో మాజీ వైస్ ఎంపిపి రావు ఎల్లారెడ్డి, శెట్టిపాలెం ఎంపిటిసి పల్లా వీరయ్య, మాజీ సర్పంచ్ రేగట్టె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు పుట్టల పెద్దవెంకన్న, పల్లా వెంకటయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లా అశోక్, మాతంగి చంటి, ద్రైద గిరి, పుట్టలయాదగిరి, షేక్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

*వలిగొండ ప్రభాతవార్త:*



రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే విత్తన దుకాణాదారుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ విత్తన తనిఖీ బృందం సభ్యులు ఆలేరు ఆడిఏ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గణేష్ ట్రేడర్స్, ధనలక్ష్మి ట్రేడర్స్, రగురామ ట్రేడర్స్, నరేంద్ర కమీషన్ విత్తన దుకాణాలను వ్యవసాయశాఖ అధికారుల బృందం సభ్యులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణ లైసన్సును, రశీద్ పుస్తకాలను, స్టాక్ రిజిస్టర్లను పరిశీఇంచి గణేష్ ట్రేడర్స్ విత్తనాల సంచులపై లేబుల్ సరిగ లేనందున రూ.14,200 విలువైన విత్తనాలను, నరేంద్ర కమిషన్ దుకాణంలో రూ.1,52,000 విలువైన వరి విత్తనాలు అమ్మకాలు చేయకుండా నిలుపుదల చేవారు. ఈ తనిఖీ బృందంలో రామన్నపేట మండల వ్యవసాయ అధికారి యాదగిరిరావు, ఏవో అంజనీదేవి, ఎస్ఐ ప్రభార్ తదితరులు పాల్గొన్నారు.

# మెస్ చార్జీలు విడుదల చేయాలి

దేవరకొండ,25మే,ప్రభాతవార్త:

ఎస్సీ,ఎస్టీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.సమావేశానికి జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరం గిరిజన సంక్షేమ వసతి గృహాలలో ఉండే పేద మధ్యతరగతి విద్యార్థుల మెస్ చార్జీలు గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా వసతి గృహాల హెచ్ఓలు తలకుమించిన అప్పులు తెచ్చి నడిపించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరం అనిఅన్నారు. అప్పులు ఇచ్చిన వారు పెట్టే ఇబ్బందులు తట్టుకోలేక మెడల పుస్తెల తాడు కూడా కుదవ పెట్టినా అప్పులు తీరే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలో ఈ ఇబ్బందులు పడవలసిందేనా అని అన్నారు. గత విద్యాసంవత్సరం



ముగిసినా ప్రభుత్వం మెస్ చార్జీలు విడుదల చేయకపోవడం, నూతన విద్యా సంవత్సరం ఆరంభం అవుతున్నా ప్రభుత్వానికి ముందు చూపులేకుండా పోయిందని అన్నారు. తక్షణమే బకాయిలో ఉన్న మెస్ చార్జీలు విడుదల చేయాలని లేనిచో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్,బుడిగ వెంకటేష్, సైదులు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం క్రీడానైపుణ్యాలను పెంపొందించడానికి కృషి చేస్తుంది

అడవిదేవులపల్లి మే 25 ప్రభాతవార్త



సిఎం కప్ క్రీడోత్సవాలకు యువత నుండి విశేష స్పందన లభిస్తుందని, గ్రామపంచాయితీలలో క్రీడా మైదానాలను నెలకొల్పి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నల్లగొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలో సిఎం కప్ క్రీడలలో భాగంగా జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో అడవిదేవు లపల్లి మండలం నుండి ఎంపికైన క్రీడాకారుల జట్టు ఫైనల్‌లో విజయం సాధించినందుకు ఆయన చేతుల మీదుగా విజేత టీం సభ్యులకు మెడల్స్‌ను, టీం కెప్టెన్ జవహర్‌కు సిఎం కప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప రిషత్ సీఈవో ప్రేమ్‌కరణ్, ఇండస్ట్రీయల్ ఆఫీసర్, అడవిదేవుపల్లి జడ్‌పిహెచ్ఎస్ పిఈటితదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తులను ప్రోత్సహిస్తున్న ఘనత కేసీఆర్‌దే - ఎంపిపి

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికే పథకాలు

నార్కట్‌పల్లి , మే 25 ప్రభాతవార్త

దేశంలో మరెక్కడా లేని విధంగా అన్ని కులాలకు కేసీఆర్ ప్రభుత్వం చేయూతనిస్తుందని , కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని నార్కట్‌పల్లి మండల మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని మాంద్ర గ్రామంలో ఏర్పాటు చేసిన యాదవ సంఘం సభ్యులకు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.జూన్ 5 నుండి రెండవ విడత గొర్రెల యునిట్ల పంపిణీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు కుల వత్తులను ప్రోత్సహించాలనే గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రిదేనని ఆయన అన్నారు.దేశంలోనే అత్యధిక గొర్రెలు గల రాష్ట్రంగా తెలంగాణ



నిలిచిందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండ సామ్య రమేశ్, ఉపసర్పంచ్ చేతరాజు రమేశ్, యాదవ సంఘం అధ్యక్షుడు కన్నెబోయిన వెంకన్న యాదవ్, లబ్దిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# దోలి మృతి బాధాకరం

దేవరకొండ,25మే,ప్రభాతవార్త:



దేవరకొండ మండలం పాత్లవత్ తండాకు చెందిన పాత్లవత్ దోలి మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పాత్లవత్ తండాలో ఆమె మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ నాగవరం ప్రభాకర్‌రావు, జెల్ల రేణు గౌడ్, పాత్లవత్ దాస్రు నాయక్, నూతనగంటి గోపాల్ ,తదితరులు ఉన్నారు.

# తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో నాణ్యమైన ఉచిత విద్య

మాడ్గులపల్లి, మే 25 ప్రభాతవార్త

తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించడం జరుగుతుందని మాడ్గులపల్లి మండల ప్రజాపరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ 1 బాలుర కళాశాల హిందీ పండిట్ పేరం నాగయ్యలు అన్నారు. తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో 2023-24 విద్యాసంవత్సరానికి ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్న సందర్భంగా మండలంలోని తోపుచర్ల కుక్కడం చిరుమర్తి, ఆగామోత్కూరు తదితర గ్రామాల్లో పర్యటించి ముస్లింమైనారిటీలతోపాటు ఇతర విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో తమ పిల్లలను చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను పొందాలని కోరుతూ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి చిన్నారి చదువుకోవాలి. ప్రతి ఇల్లు ప్రగతి సాధించాలి అనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 204 ఇంగ్లీష్ మీడియం మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఏరా ్పటు చేయడం జరిగిందన్నారు. కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్యనందించాలనే సంకల్పంతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యతోపాటు శుచిశుభ్రతతో కూడిన రుచికరమైన పౌష్టికాహారం బాలురు, బాలికలకు విశాలమైన వేర్వేరు ప్రాంగణాలలో బాలికలకు ప్రత్యేకశ్రద్ధతో కూడిన రుచికరమైన పౌష్టికాహారం బాలురు, బాలికలకు విశాలమైన వేర్వేరు ప్రాంగణాలలో బాలికలకు ప్రత్యేకశ్రద్ధతో, సురక్షిత వాతావరణంతో కూడిన వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 204 పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఐఐటి, ఎన్ఈఈటి, ఎన్‌డిఎ, లాసెట్ ప్రవేశాలకు ఉచిత బోధన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో విద్యనభ్యసించి 3వేలమంది విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ ప్రధాన విద్యాసంస్థలలో ప్రవేశాలు పొందడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల మోజులో పడకుండా తమ పిల్లలను సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన ఉచిత విద్యను అందించే మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలల్లో చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో పందిరి యాదగిరి, నన్నెబోయిన శంకర్, నన్నెబోయిన నాగరాజు, వల్లెపు నవీన్‌కుమార్,మంగ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో మూడవ స్థానం

నార్కట్‌పల్లి , మే 25 ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలలో మండ లస్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన జట్లలో నార్కట్‌పల్లి మండలం నెమ్మాని గ్రామానికి చెందిన ఖోఖక్ష మహిళా జట్టు మూడవ స్థానం సాధించింది.మహిళల విభాగంగంలో జిల్లా స్థాయిలో మూడవ బహుమతి పొందినటువంటి నెమ్మాని ఖోఖో టీమ్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధిఅధికారి యాదగిరిలు అభినందించారు.మున్ముందు మరింత మంచి ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు.వారి గెలుపుకు సహకరించిన కోచ్ శ్రావణ్, పిఈటి నాగమణిలను కూడా అభినందించారు.

# వేములపల్లి మండల సమస్యలు పరిష్కరించాలి

వేములపల్లి, మే 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నూతన గ్రామపంచాయితీ భవనం ప్రారంభించడానికి విచ్చేయుచున్న రాష్ట్రమంత్రులు మండలంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలకేంద్రంలో అద్దంకి-నార్కెట్‌పల్లి రోడ్డుపై సర్వీసు ఏర్పాటు చేయాలని, ఎన్ఎస్‌పి క్యాంపు సమీపంలో ప్రమాదాలను అరికట్టేందుకు బ్రిడ్జి నిర్మించాలని మండలంలోని మొల్కపట్నం గ్రామంలో 2018లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. శెట్టిపాలెం-భీమారం పనులు చేపట్టి 8ఏళ్లు గడిచినా ఇప్పటికీ పూర్తిచేయలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. సల్కునూరు నుంచి బొమ్మకల్ ఎక్స్‌రోడ్డు వయా మంగాపురం రోడ్డు విస్తరణ సల్కునూరు నుంచి తోపుచర్ల కంకరరోడ్డును మెటల్ రోడ్డుగా చేస్తానన్న ఎంఎల్ఏ మాటలు నీటి మూటలుగా మిగిలి పోయయన్నారు. మండలంలో 3 ఎస్‌సి కమ్యూనిటీ హాళ్లనిర్మాణాల వాగ్దానం నెరవేర్చలేని



అధికార పార్టీ ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదని ఆరోపించారు. ఈసమావేశంలో మాజీ వైస్ ఎంపిపి రావు ఎల్లారెడ్డి, శెట్టిపాలెం ఎంపిటిసి వల్లా వీరయ్య, మాజీ సర్పంచ్ రేగట్టె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు పుట్టల పెద్దవెంకన్న, వల్లా వెంకటయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లా అశోక్, మాతంగి వంటి, ధైద గిరి, పుట్టలయాదగిరి, షేక్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీఓ

**లారీల సంఖ్యను పెంచాలని ఆదేశం**

*డిండి, మే 25 ప్రభాతవార్త*



డిండి మండలంలోని పలు కొనుగోలు కేంద్రాలను గురువారం దేవరచీకొండ ఆర్డీఓ గోపీరామ్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మండలంలోని కామేపల్లి, టి.గౌరారం, చెరుకు పల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఆర్డీఓ దృష్టికి రైతులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. అనంతరం ఆర్డీఓ లారీల కొరతను తీర్చటానికి లారీ కాంట్రాక్టర్ తో మాట్లాడీ రేపటి నుండి లారీల సంఖ్య ను పెంచాలని ఆదేశించారు. అదేవిధంగా చెరుకుపల్లిలోని శ్రీసాయిలక్ష్మి రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిండి తహశీల్దార్ చంద్రశేఖర్, గిర్దావర్ శ్యామ్‌నాయక్, పిఎసిఎస్ సీఈవో బాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



## సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కార్ ధ్యేయం

**నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

*కట్టంగూర్, మే 25 ప్రభాతవార్త*



సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, సీఎం కెసిఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే బీఆర్ఎస్ పార్టీలోకి స్వచ్ఛంధంగా వస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని బొల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెరిందేవిగూడెంనకు చెందిన పలువురు ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి ఎమ్మెల్యే చిరుమర్తి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో బొల్లెద్దు నరసింహ,వార్డు సభ్యులు, రేఖల సైదులు, ఉబ్బని కృష్ణయ్య, కుర్ర శంకర్, కుర్ర శ్రీను, పెద్ది గణేష్, బొల్లెద్దు రామస్వామి, ఉబ్బని కుమార్, బొప్పని సురయ్య, ఆకారపు రమేష్, గాదరి శ్రీనయ్య, కుర్ర వంశీ ఉన్నారు. ఈ కార్యాలయంలో జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, మల్లారం సర్పంచి దాసరి సంజయ్, నాయకులు ఎర్ర ఉపేందర్,నూతి ప్రవీణ్, గాదెపాక కన్నయ్య, రేఖల సైదులు, ఉబ్బని సైదులు,పెద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాద్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వీరేశం

*కట్టంగూర్, మే 25 ప్రభాతవార్త*



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న గద్దపాటి ప్రసాద్‌ను గురువారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఆయన పందెనపల్లిలోని ప్రసాద్ ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందజేశారు. వీరేశం వెంట మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి 2 మాద యాదగిరి, పార్టీ నాయకులు మిట్టపల్లి శివశంకర్, ఐతగోని నర్సింహ, మర్రి రాజరత్నం, గోశిక అంజన్‌కుమార్, గోదల వెంకటరెడ్డి తదితరులు ఉన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

*కట్టంగూర్, మే 25 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. గురువారం ఆయన మండలంలోని పిట్టంపల్లిలో జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు.ఈసందర్భంగా కనక దుర్గమ్మ, కోటమైసమ్మ, ముత్యాలమ్మ తల్లి దేవాలయాలను ప్రారంభించారు. దేవాలయాల అభివృద్ధికి తనవంతుగా రూ.1 లక్షను విరాళంగా అందజేశారు. అనంతరం పరడ గ్రామంలో గ్రామ దేవతల జాతరకు ఎమ్మెల్యే చిరుమర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాలయాల అభివృద్ధికి తనవంతుగా రూ.50 వేల విరాళాన్ని ఆయన అందజేశారు.ఆయా కార్యక్రమాల్లో జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, సీనియర్ న్యాయవాది, లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, సర్పంచులు వడ్డె సైదిరెడ్డి, పనస సైదులు, చిన్నపాక పరశురాములు, పుట్ట సృజనా వెంకట్‌రెడ్డి, ఎంపిటిసిలు పాలడుగు హరికృష్ణ ఎడ్ల పురుషోత్తంరెడ్డి,మండల కోఆప్షన్ సభ్యులు షేక్ చాంద్‌పాష, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డె ఎసి సైదిరెడ్డి, గాదెపాక కన్నయ్య, పులిగిల్ల వెంకన్న, మంగదుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కుటుంబానికి దైద చేయూత

*కట్టంగూర్, మే 25 ప్రభాతవార్త*



మండలంలోని అయిటిపాములకు చెందిన హమాలీ కార్మికుడు అనంతుల శ్రీనివాస్‌గౌడ్ గుండెపోటుతో మృతి చెందడంతో గురువారం నకిరేకల్ నియోజకవర్గ కా ంగ్రెస్ ఇన్‌చార్జి దైద రవీందర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. దహన సంస్కారల నిమిత్తం రూ.8వేల ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, ముక్కెర ప్రభాకర్,ఐతగోని నరేష్, తండు మల్లయ్య, అనంతుల యాదయ్య, రాధారపుకోటేష్, పోగుల రాజు,నాగేష్ పోగుల బాలాజి, వేముల యువరాజ్, ఐతగోని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టిక్‌ట్యాంక్స్ క్లీనింగ్ కొరకు అవగాహన

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలో సెప్టిక్ ట్యాంక్స్ క్లీనింగ్ కొరకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ ఎండి.ఆయాజ్ మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాల కొరకు ఒకసారి సెప్టిక్ ట్యాంక్ శుభ్ర పరుచుకోవాలన్నారు. సంవత్సరాల కొద్ది ట్యాంక్‌లు శుభ్రపరచకపోవడంతో సెప్టిక్ ట్యాంక్‌లో విష వాయువులు విడుదలయ్యే ప్రమాదం ఉందన్నారు. సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కొరకు ప్రతి ఒక్కరు 14420టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా ఇంచార్జీ టీఎంసీ సంధ్య, సీఓ శివ కుమార్, మెప్మా ఆర్‌పీలు, మహిళా సంఘ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మోదీ పరిపాలనను ప్రజలకు వివరించాలి

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి**

**- మే 30 నుండి మహాజన్ సంపార్క్ అభియాన్ కార్యక్రమం**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు సురువు వెంకట్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశానికి రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరై మహాజన్ సంపార్క్ అభియాన్ కార్యక్రమంపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి మాట్లాడారు. మే 30 నుండి జూన్ 30 వరకు మహాజన్ సంపార్క్ అభియాన్ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. సుమారు 30 రోజుల పాటు జిల్లా, మండల శక్తి కేంద్రాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత ం చేసిన ప్రగతిని గడపగడపకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తెలిపారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక నిధులను కేటాయించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సంవత్సరం కాలంలో గ్రామపంచాయతీలకు విడుదలైన గ్రాంట్లను ప్రజలందరికీ క్షుణ్ణంగా వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతిఒక్క కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అమరగొండ రాజు, బీజేవైఎం మండల అధ్యక్షుడు కోల ఆంజనేయులు, మహిళా అధ్యక్షురాలు కోడం భవిత, పద్మ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సిరిసిల్ల వంశీ, రవి, కిషన్, బాబు, బాలకిషన్, రాజు, హేమంత్, వేణు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

**- బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**

*వేములవాడ, ప్రభాతవార్త :*



ఈ నెల 30వ తేదీ నుండి చేపట్టనున్న మహాజన సంపర్క్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. గురువారం వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ పాలన తొమ్మిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 30వ తేదీ నుండి జూన్ 30 వరకు మహాజన సంపర్క్ కార్యక్రమాని ్న దేశవ్యాప్తంగా చేపట్టనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను కరపత్రం రూపంలో ప్రతి గడపకు తీసుకెళ్లడం, కేంద్ర ప్రభుత్వ లబ్దిదారుల సమ్మేళనం, మేధావుల సదస్సు, యువ సమ్మేళనం, నియోజకవర్గంలో 5 వేల మందితో బహిరంగ సభ, యోగా దినోత్సవం, ఎమర్జెన్సీ(బ్లాక్ డే) శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ భాలిధాన్ దివాస్, మన్ కీ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి సీనియర్ నాయకులు సంటి అంజిబాబు, జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, గుడిసె మనోజ్, గడ్డమీద శ్రీనివాస్, బిళ్ళ కృష్ణ, గుండం బాలకృష్ణ, గజ్జెల రమేశ్, నామాల శేఖర్, రేగుల రేణుక, చిలువేరి శ్రీనివాస్, మెరుగు లక్ష్మణ్, మైలరం శ్రీనివాస్, మొగిలి మహేష్, సగ్గు రాహుల్, బూత్ కమిటీ అధ్యక్షులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు కావడం హర్షణీయం

**- ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
ఆదిలాబాద్ పట్టణాభివృద్ధికి 320 కోట్ల నిధులు మంజూరు కావడం హర్షనీయమని, వెనుకబడిన జిల్లా అనే ముద్రను చెరిపివేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని పలు వివరాలను వెల్లడించారు. అనంతరం పట్టణాభివృద్ధి కోసం భారీ ఎత్తున నిధులు మంజూరుతో పాటు రిమ్స్ లో అసిస్టెంట్



ప్రొఫెసర్ల కేటాయింపు పట్ల ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. జై తెలంగాణ జై కేసీఆర్ నిదానాలతో నేతలు హోరెత్తించారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోనూ ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని కోరనున్నామని వెల్లడించారు. రాష్ట్రంలోనే కేవలం తొమ్మిది మున్సిపాలిటీలకు భారీ మొత్తంలో నిధులు మంజూర య్యాయని, అందులో ఆదిలాబాద్ ఉండడం హర్షణీయమని పేర్కొన్నారు. ప్రజా ఇక్కట్లను దూరం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ రెడ్డి భోజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, వైస్ చైర్మన్ జహీర్ రంజాని, పట్టణాధ్యక్షుడు అజయ్, ఎంపీపీలు మార్శెట్టి గోవర్ధన్, గండ్రత్ రమేశ్ పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో పని చేద్దాం

**- ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురేద్దాం**
**- మాజీ మంత్రి చిల్కూరి రాంచంద్రారెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:
ఆదిలాబాద్ నియోజక వర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు అందరూ సమిష్టి కృషితో ఆదిలాబాద్ నియోజక వర్గ నాయకులను, కార్యకర్తలు భుజంతట్టి వారి అడుగులో అడుగు వేస్తూ నడిపించాల్సిన బాధ్యత నియోజక వర్గ నాయకుల అందరిపై ఉందని ఆదిలాబాద్ నియోజక వర్గ నాయకులకు, కార్యకర్తలకు మాజీ మంత్రి రాం చంద్రారెడ్డి దిశానిర్దేశం చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 26 నుంచి ఆదిలాబాద్ నియోజక వర్గం జైనథ్ మండల కేంద్రంలోని బెల్లూరి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ అనే నినాదంతో వరంగల్ రైతు డిక్లరేషన్ హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ కార్యక్రమాలను అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర వేసే ందుకు సమిష్టిగా కృషి చేద్దామన్నారు. అధిష్టానం ప్యార సూట్ అభ్యర్థులకు టికెట్లు ఇవ్వదని, కాంగ్రెస్ పార్టీని లాయల్ గా ఉన్న అభ్యర్థికే అధిష్టానం టికెట్ వస్తుందని డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరం పని చేద్దామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత స్పష్టం చేశారు.



ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావ్, ప్రధాన కార్యదర్శులు ఖదే సంతోష్, షైక్ ఖలీం ఉన్నారు.

# కోణంపేటలో "కమ్యూనిటీ కాంటాక్ట్" ప్రోగ్రాం

**-ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత**
**-అనుమానాస్పద వ్యక్తులు కనిపించినల్లయితే సమాచారం**
**సీఐ రాజ్ కుమార్ గౌడ్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త
నెన్నల పోలీస్ స్టేషన్ పరిధిలోని కోణంపేట గ్రామంలో గురువారం రోజు ఏసీపీ సదయ్య ఆధ్వర్యంలో సీఐ రాజ్ కుమార్ గౌడ్, ఎస్ఐ శ్యామ్ పటేల్ 20 మంది పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి స్థానిక ప్రజలతో మాట్లాడడం జరి గిందని అన్నారు. ఈ సంద ర్భంగా సిఐ మాట్లాడుతూ "నేరాల నిర్మూ లన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ అని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్థులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందిం చాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడకూడదని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసుజ్ లకు స్పందిచవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటిం చాలని, చట్ట వ్యతిరేక కార్యక లాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ రాజ్ కుమార్ గౌడ్, నెన్నల ఎస్ఐ శ్యామ్ పటేల్, బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 37వ రోజుకు చేరుకున్న వీవోఏల సమ్మె

ముథోల్, ప్రభాతవార్త :



ముథోల్ మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యా లయం ముందర వీవోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 37వ రోజుకు చేరుకుంది. వీవోఏల సంఘం బా ధ్యులు మాట్లాడుతూ వీవోఏ లకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని కోరారు. అదేవిధంగా సాధారణ భీమా, ప్రమాదభీమా చెల్లించాలని డిమాండ్ చేశారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశాల ఎంపిక జాబితా విడుదల

**ఈనెల 26 నుండి 31వ తేదీ వరకు ధృవపత్రాల పరిశీలన**

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :
జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 16న నిర్వహించిన ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం మొత్తం 100 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపిక జాబితా పాఠశాల నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 26 నుండి 31వ తేదీ వరకు ఒరిజనల్ టిసి, బోనఫైడ్,కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, 2 ఫోటోలతో పాటు 2 సెట్లు జిరాక్స్ కాపిలతో ధృవ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు. నిర్ణీత సమయంలోగా హాజరు కాని విద్యార్థులు అడ్మిషన్ రద్దు చేయబడుతుందని తెలిపారు.

## వివాహా వేడుకల్లో ఎమ్మెల్యే జోగురామన్న

జైనథ్, ప్రభాతవార్త:



పెండల్ వాడ ఎంపీటీసీ కాసర్ల అశోక్ కమార్తె వివాహం ఆదిలాబాద్ పట్టణంలోని సుభాష్ నగర్ చెందిన ఎన్నం నందుకుమార్ కుమారునితో పద్మనాయక గార్డెన్ లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు ఎమ్మెల్యే జోగురామన్న హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్ట ప్రహ్లద్, జైనథ్ మండల జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్ రెడ్డి, ఆదిలాబాద్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ మోర ఆశన్న, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి రమేశ్, ఆదిలాబాద్ తాలుకా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు అనుముల ఊశన్న ఉన్నారు.

## తాగునీటి కోసం ఇక్కట్లు

**-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**
**-ఇబ్బందుల్లో గ్రామస్తులు**

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని గాజిలి(సెర్ గూడ) గ్రామంలో తాగునీటి కష్టాలు నెలకొన్నాయి. మిషన్ భగీరథ నీళ్ల సరిగ్గా సరఫరా కావడం లేదు. దీంతో ఈ గజిలి గ్రామాల ప్రజలు తాగునీటికి తహతహలాడుతున్నారు. గజిలి గ్రామ సమీపంలోని వ్యవసాయ బోరుబావి నీటిని తీసుకొచ్చి తాగాల్సి వస్తుందని అక్కడి ప్రజలు వాపోతున్నారు. ఈవిషయమై మిషన్ భగీరథ శాఖ ఈఏ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీళ్ల సక్రమంగా సరఫరా జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన కురుమ విద్యార్థులకు పురస్కారాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కురుమ ఉద్యోగుల సంఘం ఆధ్వ ర్యంలో ఇటీవల పదవ తరగతి, ఇంటర్మీ డియట్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కురుమ విద్యా ర్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు జెట్ల రాజారాం మాట్లాడుతూ కురుమ విద్యార్థులు విద్యా, ఉద్యోగాల్లో రాణించాలని, బాలికల విద్యకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. జిల్లా కేంద్రంలో కురుమ సంఘ భవనంకు స్థలం మంజూరు చేయాలన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి , వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించినదునన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య జీవితగాథ, ఆత్మ బలిదానాన్ని పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలని కోరారు. జిల్లాలో కురుమలకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ సభ్యులు లింగన్న, రమాదేవి, సంజీవ్, సాయినాథ్, దేవన్న, భోజారాం, మల్లేష్, భోజన్న, అవర్గ ముత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్‌లో ఎండలు బాబోయ్ ఎండలు



**నాగార్జునసాగర్, మే 25, ప్రభాతవార్త:** పర్యాటక ప్రాంతమైన నాగార్జునసాగర్‌లో ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రజల పర్యాటకులు రోడ్లపైకి రాలేకపోవుచున్నారు. మధ్యాహ్నం పూట మార్కెట్ రోడ్లు అన్ని నిర్మానుష్యంగా మారాయి. వడగాల్పులు వీస్తుండడంతో మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఎవరు బయటకు వెళ్లడం లేదు. అందులో విద్యుత్ అంతరాయం తరచూ ఏర్పడడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం రోహిణి కార్తి ప్రవేశంతో ఎండల తీవ్రత మరింతగా పెరిగింది. ఉదయం 9 గంటల నుండి ఎండ తీవ్రత పెరుగుతుంది. రాత్రి 8 వరకు వేడిగాలులు వీస్తున్నాయి. ఈ వేసవిలో తాగునీరు సరఫరా అంతరాయం కలగడంతో కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నందికొండ మున్సిపాలిటీ ఏర్పడ్డ కూడా 12వార్డులలో ఎక్కడా కూడా ప్రధాన కూడళ్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన దాఖలు లేవు. ఇప్పటికైనా ప్రధాన కూడళ్లలో చిలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చగలరని సాగర్ కోరుతున్నారు.



**ఎండ సమయంలో బయటకు రాలేకపోతున్నాం: గోరంట్ల శివారం ప్రసాద్**

నాగార్జునసాగర్‌లో ఎన్నడూ లేనంతగా ఎండలు తీవ్రత ఉండడంతో వృద్దులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎండా సమయంలో అత్యవసర పనులపై బయటకు వెళ్ళాలంటే తలపాగ కానీ టోపీకాని పెట్టుకొని వెళ్ళడం తప్పడం లేదు.



**శ్రీనివాస్‌రావు:** తీవ్ర ఎండల దృష్ట్యా ఇంట్లో నుండి బయటకి రాలేకపోతున్నాం బ్యాంకులు, వాణిజ్య కార్యక్రమాలకు బయటికి రావాలంటే చాలా ఇబ్బందికరంగా ఉంది. ఈ ప్రాంతంలో ఉన్న పార్కులను అభివృద్ధి చేస్తే పర్యాటకులకు స్థానికులకు వేసవి తాపం నుండి ఉపశమనం కలుగుతుంది.

# 42 మంది కుటుంబాల లబ్ధిదారులకు కొత్త ఫించన్‌ల మంజూరు



ఫించన్‌లను అందజేసిన ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** భూధాన్‌పోచంపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు గురువారం మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన శ్రీబాలశంకర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో వృద్ధాప్య ఫించన్‌ను పొందుతూ చనిపోయిన 42 కుటుంబాల లబ్ధిదారులకు కొత్త ఫించన్‌ల పంపిణీ కార్యక్రమం జరిగినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. ఈ కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కందాటి భూపాల్‌రెడనఇడ, ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, కో.ఆప్షన్ మెంబర్, సర్పంచ్‌లు, రైతు సంఘం అధ్యక్షులు రావుల శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పగిళ్ళ సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డమోని చంద్రం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించేడమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర, జాతీయస్థాయిలలో ఉత్తమ ప్రతిభ చూపి జిల్లాకు పేరుతేవాలి
- మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



అభినందిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు, ఎంపిపి సరళహన్మంతరెడ్డి

**మిర్యాలగూడ రూరల్, మే 25 ప్రభాతవార్త :** సిఎం కప్ జిల్లాస్థాయి క్రీడల్లో ప్రథమ బహుమతి సాధించిన కబడ్డీ క్రీడాకారులను మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డిలు అభినందించారు. మిర్యాలగూడ కబడ్డీ జట్టు నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఉత్తమ ప్రతిభకనబర్చి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిందని, ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయిలో రాణించి నల్లగొండ జిల్లాకు గుర్తింపు తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించేందుకు ప్రతి గ్రామపంచాయతీల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలన్నారు. క్రీడాకారుల అభిరుచులకు అనుగుణంగా నైపుణ్యం పెంపొందించుకొని రాష్ట్ర, జాతీయస్థాయిలలో ఉత్తమ ప్రతి చూపాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికెట్లు పొంది ఉద్యోగ ఉపాధి రంగాల్లో రాయి తీలు పొందాల న్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల కోరిక మేరకు ఇండోర్ స్టేడియంలో అధునీక సౌకర్యాలతో కూడిన కబడ్డీ కోర్టును నిర్మిస్తానని హామీనిచ్చారు. అనంతరం క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు మండల పరిషత్ అధ్యక్షురాలు నూకల సరళహన్మంతరెడ్డి క్రీడా దుస్తులతో పాటు రూ.5వేల నగదు అందజేయగా మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి గార్లపాటి జ్యోతిలక్ష్మి క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు రూ.3వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ బాలాజీనాయక్, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరత్నం, వెంకటయ్య, సైదులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని బిఆరెస్ నాయకులు కించపరుస్తున్నారు

## వారికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధిచెపుతారు;

## బీఎస్పీ ఇంచార్జ్ మేడి ప్రియదర్శిని

**రామన్నపేట, మే25 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ హయాంలో బి.ఆరెస్ నాయకులు భారత రాజ్యాంగాన్ని అడుగడుగునా కించపరుస్తూనే ఉన్నారని బి.ఎస్పీ నకిరెకల్ ఇంచార్జ్ మేడి ప్రియదర్శిని ఆరోపించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో బీరెస్ నాయకులు చేస్తున్న అరాచకాలను ప్రశ్నించిన అడ్వకేట్ పై ఆ పార్టీ నాయకులు దాడి చేసి హత్యాయత్నం చేయడం హయమైన చర్యని ప్రజాస్వామ్య వాదులు ప్రతీ ఒక్కరూ ఈ ఘటనను ఖండించాలని ఆమె పిలుపునిచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అదికార పార్టీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేస్తున్న ఇసుక మాఫియా గురించి ప్రపంచానికి పూర్తి తెలుసునని, అలాగే లాండ్ మాఫియా, మూడెకరాల భూ పంపిణీ, డబుల్ బెడ్‌రూంల కెటాయింపుల పట్ల, దళితబంధులో జరుగుతున్న అక్రమాలను యుగేంధర్ బయటపెడుతున్నాడని

ఆయనపై దాడి చేయడం సహించరాని విషయమన్నారు. యుగేంధర్ హాస్పిటల్ జాయిన్ అయిన తర్వాత కూడా పోలీసులు కనీసం వాంగ్మూలం కూడా తీసుకోలేదని, ప్రజాస్వామ్య సమాజంలో పోలీసు వ్యవస్థ అధికార పార్టీ నాయకులతో కలిసి కుమ్మక్కైతే ప్రజలకు ఎప్పుడు న్యాయం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల తెలంగాణ పాలనలో ఎక్కడ చూసినా అవనీతి, దోపిడి, హింస తప్ప మరోపనులు బీఆరెస్ నాయకులు చేయడం లేదని, న్యాయవాదులకే న్యాయం జరుగనప్పుడు సామాన్య ప్రజలకు ఎలా న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో ప్రజలే బీఆరెస్ నాయకులకు తగిన రీతిలో బుద్ధి చెపుతారని, కే.సీ.ఆర్‌మోసపూరిత పథకాలను తీసుకువచ్చి

ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాడని, ప్రతీ గ్రామంలో అధిక సంఖ్యలో బెల్టుషాపులను నడపడానికి ప్రోత్సహిస్తూ ఇటు యువతను మత్తుకు బానిసలను చేసి వారి జీవితాలను నిర్వీర్యం చేసారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు పండించిన పంటకు కనీసం మద్దతు ధర ఇవ్వకుండా వారిని నిలువునా ముంచాడని,

ప్రజాసమస్యలపై పోరాడిన వారిపై దాడులు చేయించడం, కేసులు పెట్టి భయాబ్రాంతులకు గురిచేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో పార్టీ నియోజకవర్గ అద్యక్షులు గద్దెపాటి రమేష్, ఉపాద్యక్షులు పావిరాల నర్సింహా, మండల అద్యక్షులు మేడి సంతోష్, ఉపాద్యక్షులు గూని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరెకంటి నర్సింహా, గ్యార శేఖర్, మునుగోటి సత్తయ్య, బెల్లి మల్లయ్య, బాలగోని మల్లయ్య, గాదె సురేష్, శేఖర్ పాల్గొన్నారు.

# భట్టి పాదయాత్ర కానున్నది కాంగ్రెస్ పార్టీకి విజయయాత్ర



–జడ్చర్లకు తరలి వెళ్లిన భువనగిరి కాంగ్రెస్ నాయకులు

**భువనగిరి ప్రభాతవార్త :** సిఎల్పీ నేత మల్లు భట్టిమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జడ్చర్ల నియోజకవర్గంలో జరిగే బహిరంగ సభలో పాల్గొనేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, సీఎల్పి నేత భట్టు విక్రమార్కకు పుష్పగుచ్చం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహద పడుతుందని, ఈ పాదయాత్ర కానునే ఎన్నికల్లో పార్టీకి విజయాత్ర కానున్నదని అభినందనలు తెలిపారు. భట్టి పాదయాత్రతో ప్రజాస్వామ్య వాదులకు స్ఫూర్తిదాయకం, రాజ్యాంగ వ్యతిరేక శక్తులు బీజేపీ, టిఆర్ఎస్ పార్టీల పరిపాలనపై పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారని అన్నారు. పాదయాత్ర పేద ప్రజలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల స్ఫూర్తితో రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశానికి ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాపోలు జయప్రకాష్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కసుబ్బ శ్రీనివాస్‌రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పడిగెల ప్రదీప్, దళిత కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ దాసరి మధు, సాల్వేరు ఉపేందర్, హరిరాజు, శరత్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ఉపాధ్యాయ మరియు ఉద్యోగాలకు ఉచిత శిక్షణ దరఖాస్తు గడువు పొడగింపు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

తెలంగాణ రాష్ట్ర బిసి స్టడీ సర్కిల్ నల్లగొండ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు గురుకుల ఉపాధ్యాయులు (టీచర్లు) ఉద్యోగాలకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం అభ్యర్థులు ఈనెల 28 వరకు దరఖాస్తు గడువు పొడగిం చిన ట్లు టిఎస్‌బిసి స్టడీ సర్కిల్ డైరక్టర్ కె. విజయ్‌కు మార్ తెలిపారు.

ఇతర వివరాలకు టిఎస్ బిసి స్టడీ సర్కిల్ నల్లగొండలేదా 08682220007 నందు సంప్రదించగలరని ఆయన తెలిపారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి మే 25 ప్రభాతవార్త : ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిల్లర్లు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



భువనగిరి ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లాలో జరుగుతున్న ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని మిల్లర్లకు జిల్లా అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి కోరారు. కలెక్టరేట్‌లో మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రైస్ మిల్లుల వద్ద లోడింగ్ అన్లోడింగ్ సమస్య రాకుండా అధిక సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పెక్యూర్‌మెంట్ ధాన్యాన్ని ఏ విధమైన కొర్రీలు పెట్టకుండా తరువు తీయకుండా జాప్యం చేయకుండా దిగుమతి చేసుకొని జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. అదేవిధంగా వచ్చిన ధాన్యానికి ట్యాబ్ ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేసి ధాన్యం చెల్లింపులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని రైతులకు కనీస మద్దతు ధర సకాలంలో అందేలా చూడాలని అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల మిల్లర్లతో జూమ్ మీట్ నిర్వహించవలని ఆదేశాలు జారీ చేశారు. 325 కొనుగోలు కేంద్రాల ద్వారా 2,37,287 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల వద్ద కొనుగోలు చేసి మిల్లులకు తరలించామని, రైస్ మిల్లులలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని, అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజీవ్ స్వగృహ ప్రీ బిడ్ సమావేశం

### రాజీవ్ స్వగృహ శ్రీ వల్లి టౌన్ షిప్ ఓపెన్ ప్లాట్‌లు, పాక్షిక నిర్మాణ గృహాలకు 5వ విడత భౌతిక వేలం నిర్వహణ : స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండల ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో రాజీవ్ స్వగృహ శ్రీవల్లి టౌన్‌షిప్ ఓపెన్ ప్లాట్లు, పాక్షిక నిర్మాణ గృహాలకు జూన్ 5వ తేది నుండి 10వ తేది వరకు ఐదవ విడత భౌతికం వేలం నిర్వహించనున్నట్లు స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన ప్రిబిడ్ సమావేశంలో అధనపు కలెక్టర్ 5వ విడత భౌతిక వేలం నియమ నిబంధనల ప్రక్రియపై అవగాహన కలిగించారు. విడతలుగా నిర్వహించిన వేలం తర్వాత మిగిలిన 59 ఓపెన్ ప్లాట్‌లు, 209 పాక్షిక నిర్మాణ గృహాలకు భౌతిక వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓపెన్ ప్లాట్‌లకు చదరపు గజానికి రూ. 6వేలు, పాక్షిక నిర్మాణం అయిన గృహాలు నిర్మాణ దశలు అనుసరించి చదరపు గజంకు రూ. 6వేలు నుండి 10వేల 500 రూపాయలు అప్‌సెట్ (కనిష్ట) ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అరుదైన అవకాశం అని, ఎటువంటి చిక్కులు లేని ఓపెన్ ప్లాట్‌లను స్వంతం చేసుకోవాలనే ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ భౌతిక వేలంలో పాల్గొనే వారు రూ. 10వేలు ఈయండి జిల్లా కలెక్టర్ పేరున చెల్లించి వేలంలో పాల్గొన వచ్చిని తెలిపారు. వివరాలకు ప్రాజెక్టు కోఆర్డినేటర్ సయ్యద్ షఫీని సెల్: 9154339209ను సంప్రదించాలని కోరారు.

# సమగ్రాభివృద్ధి కేంద్రం గ్రామ పంచాయితీ కార్యాలయం

### రూ.25లక్షల వ్యయంతో సర్వాంగ సుందరంగా నిర్మాణం

### నేడు మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం



వేములపల్లి, మే 25 ప్రభాతవార్త : పల్లెసీమలే దేశానికి పట్టుగొమ్మలు అని గ్రామాల అభివృద్ది చెందినప్పుడే గ్రామ స్వరాజ్యం సాధ్యపడుతుందని కలలుకన్న జాతిపిత మహాత్మాగాంధీ కలలను నిజం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని వేములపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, పంచాయితీ కార్యదర్శి గజగంటి శ్రావణ్‌కుమార్‌లు అన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూ.20లక్షలు రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రూ.5లక్షల వ్యయంతో మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, విద్యుత్ శాఖామంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ అభివృద్ది ప్రధాత ఎంఎల్ఎ నల్లమోతు భాస్కర్‌రావు నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితోపాటు జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. రూ.25లక్షల వ్యయంతో సువిశాలమైన స్థలంలో అన్ని హంగులతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రజలకు అవసరమైన సేవలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామ పంచాయితీ ప్రారంభోత్స వం కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.





# రెండు నెలలు కావస్తున్నా విడుదల కాని నిధులు

కేతేపల్లి, మే 25, ప్రభాతవార్త: గత మార్చి ఏప్రిల్ నెలలో అకాల వర్షానికి భారీగా పంటనష్టం జరిగినది 3,321 ఎకరాల్లో పంట నష్టపోయిన 2,667 మంది రైతులకు ఎకరాకు రూ. 10వేలు చొప్పున పరిహారం ఇస్తామన్న ప్రభుత్వం స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటన చేసినారు రెండు నెలలు కావస్తున్నా విడుదల కాని నిధులు రైతుల్లో నిరాశ అలుముకుంటుంది ప్రకృతి వైపరీత్యాలైన అకాల వడగండ్ల వర్షాలకు ఈదురు గాలులకు ప్రతి సీజన్‌లో రైతులు వేసిన పంటకు నష్టం వాటిల్లుతున్నప్పటికి వ్యవసాయ అధికారులు సర్వేలు చేయడం నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపుతున్నారు తప్ప నష్ట పరిహారం అందడం లేదు. వరి మొక్కజొన్న నేలవాలగా మామిడి బత్తాయి నిమ్మకాయలు నేలరాలాయి వేల ఎకరాలలో ఉద్యానవనం పంటలు దెబ్బతిన్నాయి. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయంగా ప్రకటించారు. ఎకరాకు రూ. 10వేల రైతులకు ఇస్తామని ప్రకటించిన నిధులు కేటాయించలేదు. అమలుకు నోచుకోలేదు. రైతులు చాలా మంది అప్పుల్లో కూరుకుపోయినారు. ఇట్టి నష్ట పరిహారం నిధులు గురించి ఏఈవోలకు ఏవోలకు అడగగా మౌనం వహిస్తున్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకుని రైతులకు పంట నష్టం పరిహారము వారి వారి ఖాతాలలో జమ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. మహమ్మద్ యూసుఫ్ జాని టిపిసిసి మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిసాన్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ ఆలుగుబెల్లి మహేందర్‌రెడ్డి కోటపుల్లయ్య, బయ్య ముత్తయ్య, దాసరి ఎల్లయ్య డిమాండ్ చేశారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన, జైలు తప్పదు

### మూడోసారి దొరికిన వ్యక్తికి 30రోజుల జైలు : ట్రాఫిక్ సిఐ శ్రీను



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పదని ట్రాఫిక్ సిఐ చీర్ల శ్రీను హెచ్చరించారు. గురువారం నాడు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 15 మందిలో ఒకరు మూడోసారి దొరికినందున అతనికి రూ. 3వేలు ఫైన్ మరియు 30రోజుల జైలు శిక్ష మరియు మిగిలిన 14 మందికి జరిమానా విధించారని వివరించారు. మొత్తం 15మందికి గాను, రూ. 25,500లు జరిమాన విధించారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు ట్రాఫిక్ సిబ్బంది ఎస్ఐ సత్యనారాయణ, పిసిలు అహ్మద్ ఇక్బాల్ మరియు లింగయ్య ఉన్నారు.

# ఎంసెట్ ఫలితాలు ప్రగతి ప్రభంజనం

నల్లగొండ టౌన్, మే 24 ప్రభాతవార్త : తెలంగాణ ఎంసెట్ - 2023 ఫలితాల్లో పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి నల్లగొండ జిల్లా చరిత్రను తిరగరాశారు. కళాశాలకు చెందిన వి. సిరి 800వ ర్యాంకును సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా బి. శ్రీలేఖ 1856, అభయాకౌసర్ 3291, మనోజ్‌కుమార్ 3792, దివ్య 3858, సంతోషిణి 4093, సాయికృష్ణ 4895, నికిత 4974, చరణ్ ప్రకాష్ 5023, సాయిచరణ్ 5029, కీర్తన 5755, నయన 6076, సాయికిరణ్‌రెడ్డి 6527, అఖిల 6905, నవ్య 6974, అవినాష్ 7169, సుధీక్ష 7510, వేద 7649, సాయిరామ్‌గౌడ్ 7679, ఇందుశ్రీ 8038, అక్షర 8089, సూర్యతేజ 8118, సింధు 8257, శ్రీనిధి 8384, గోపీచంద్ 8533, రూపాంజలి 9969 వరుస ర్యాంకులు సాధించి ప్రగతి జూనియర్ కళాశాలను జిల్లాలో అగ్రగామిగా నిలిపారు. 15 వేల లోపు ర్యాంకులు మొత్తం 54 మంది విద్యార్థులు సాధించి కళాశాలను అగ్రస్థానంలో నిలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన కళాశాల విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అందుకు సహకరించిన అధ్యాపక బృందానికి కళాశాల ఛైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు నరేందర్‌బాబు, శశిధర్‌రావు, చందా శ్రీనివాస్, ప్రైస్ల రమేష్‌రెడ్డి, అభినందనలు తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో కూడిన ప్రణాళికాబద్ధమైన విద్యాబోధన, అంకితభావం కలిగిన యాజమాన్యం, అధ్యాపక బృందం కృషి వలన ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మే 25 ప్రభాతవార్త



ఈనెల 28న రాజమండ్రిలో ఎన్‌టిఆర్ శత జయంతి దినోత్సవం సందర్భంగా జరిగే మహానాడు కార్యక్రమంను జయప్రదం చేయాలని టిడిపి పార్లమెంట్ బిసిసెల్ అధ్యక్షుడు బెల్లంకొండ రామజోగి, పార్లమెంట్ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్‌గౌడ్‌లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచా ్చరు. గురువారం టిడిపి పట్టణపార్టీ అధ్యక్షుడు ఎస్‌కె.అలీ అధ్యక్షతన పట్టణంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని ఎన్‌టిఆర్ ఏరా ్పటు చేసి పేదలకు ఉపయోగపడే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసి పేదలపాలిట దేవుడయ్యారని, అటువంటి మహానీయుడి శతజయంతి దినోత్సవంను అత్యంత వైభవంగా నిర్వహించాలని, తెలంగాణలో పార్టీకి పూర్వవైభవం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నలమాద శ్రీనివాస్‌యాదవ్, గార్లపాటి శ్రీను, ఎలక వెంకటేశ్వర్లుగౌడ్, వెంకట్రాంనాయక్, పొందూ రి సత్యనారాయణచౌదరి, ఆవులపాటి శ్రీను, కొమరాజు అంజి, మేకల వెంకటేశ్వర్లు, దొంతగాని సోమయ్య, వెంక టనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బయ్యు నారాయణ రెండోసారి నియామకం

మోతె, మే 25, ప్రభాతవార్త:



తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర కమిటీ విస్తరణలో భాగంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బుధవారం ప్రకటించిన జాబితాలో తెలంగాణ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మోతె మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన బయ్యా నారాయణ రెండోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర అద్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. నాపై ఉంచిన నమ్మకాన్ని బాద్యతతో చేస్తానని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఆయనకు పలువురు నాయకులు అభినందనలు తెలియజేశారు.

# పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరు, మే 25, ప్రభాతవార్త:



ఈ నెల 27న జరిగే మహేంద్ర యువసేన రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతం చేయాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమిది రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక జెడ్‌పీహెచ్‌ఎస్ హైస్కూల్ ఆవరణంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో రాణించాలని ఉద్దేశంతో మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఆలేరులో కప్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశామని, యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రౌండున్న పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులు, టోర్నమెంట్ ఆర్గనైజర్ జూకంటి వెంకటేస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మార్కెట్ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, మొరిగాడి వెంకటేష్, పత్తి వెంకటేష్, పూల శ్రవణ్, ముదిగొండ శ్రీకాంత్, జల్లి నరసింహులు, వస్పరి శివ, అంజన్‌కుమార్, బింగి గణేష్, దయ్యాల సంపత్, ఎండి ఫయాజ్, ఎండి మహమ్మద్, జింకల భరత్, సుకృత్, బాబు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై కార్మికులంతా సంఘటితంగా పోరాడాలి

గరిడేపల్లి, మే25, ప్రభాతవార్త



సమస్యలపై కార్మికులంతా సంఘటితంగా పోరాడి సాధించుకోవాలని హుజుర్‌నగర్ నియోజకవర్గ కార్మికసంఘం అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. మండలంలోని కీతవారిగూడెంలో గురువారం మేళ్లచెర్వు, మఠంపల్లి,గరిడేపల్లి, హుజుర్‌నగర్ మండలాల ట్రాక్టర్ మెకానిక్‌ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ ని మాట్లాడారు. మెకానిక్‌లంతా ఐక్యంగా ఉండాలని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. మెకానికల్ ఇంజనీరింగ్ ఆటోమోబైల్ భవన నిర్మాణానికి శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి 3లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. నేరేడుచర్ల పట్టణంలోని మెకానిక్ లకు ఆటోనగర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆటోనగర్ ఏర్పాటుకు స్థలం కెటాయించడం కూడా జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలు మెకానిక్ కుటుంబాలకు అందరికి అందేవిధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పథకాల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జానకిరామయ్య, గుడిపాటి అనిల్‌కు మార్, నరసింహారావు, రాము, వెంకన్న, శ్రీను, జానయ్య, కాశయ్య, రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన కంటి వెలుగు కార్యక్రమం

హాలియా, ప్రభాతవార్త. మే 25:



హాలియా మున్సిపాలిటీ ప్రాథమిక అరోగ్య కేంద్రం అధ్వర్యంలో జనవరి 18 నుంచి ఈనెల 23వ తేదీ వరకు నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయిందని హాలియా ప్రాథమిక అరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఉమ్మడి అనుముల మండలంలో 83 రోజుల పాటు మూడు టీంలు 41 గ్రామ పంచాయతీలు, 12 మున్సిపాలిటీ వార్డుల్లో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో 30,405 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 4,589 మందికి దగ్గరి చూపు అద్దాలు, దగ్గరి చూపు, దూరపు చూపు 3,451 అద్దాలు అర్డర్ చేసి, 3,620 మందికి అర్డర్ చేసిన అద్దాలను పంపిణీ చేశామన్నారు. అదే విధంగా 1726 మందికి కంటి అపరేషన్లకు రిఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రూబినా, సూపర్‌వైజర్లు డి.మోతీలాల్, కె.సునంద, పి.వెంకటేశ్వర్లు, అప్తాలమిక్ అసిస్టెంట్లు ఏ.మట్టారెడ్డి, పి.సుదర్శన్, డి.వరప్రసాద్, డెటా ఎంట్రీలు ఫలినికుమార్, సరోజ, సుదీర్, గీత, అరోగ్య కార్యకర్తలు సైదులు, దయాసాగర్, యండీ జావీద్, ఏడుగురు ఎమ్‌వ్‌హెచ్‌పీలు, అరోగ్య కార్యకర్తలు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్ళచెరువు మే 25 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీసేవ ఉత్సవములు, హారతులు, అభిషేకములు, గుడిసేవలు, భజనలు, అన్నప్రసాద వితరణ, విశేషఅర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేందర్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేడు బస్తీ దవాఖానాను ప్రారంభించనున్న మంత్రులు

- ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్‌పాటిల్

నేరేడుచర్లటౌన్ మే 25 ప్రభాతవార్త




నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో రామాపురంలో రూ.13లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన బస్తీ దవాఖానాను రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, హుజూర్‌నగర్‌శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డిలు ఈనెల 26న ప్రారంభించనున్నారు. బస్తీ దవాఖానా ప్రారంభోత్సవ ఏర్పాట్లను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, జిల్లా మలేరియా అధికారిణి బి.సాహితి, తహసిల్దార్ వి.సరిత, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, బసీ_ దవాఖానా వైద్యాధికారి బండి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాయినిగూడెంలో పల్లె దవఖానను పరిశీలించిన అదనపు కలెక్టర్

గరిడేపల్లి, మే 25 ప్రభాతవార్త



మండలంలోని రాయినిగూడెం గ్రామంలోని పల్లె దవఖానను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ కేశవ్ పరిశీలించారు. శుక్రవారం రా ష్ట్ర మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి పర్యటనలు దృష్టిలో పెట్టుకుని దవఖానను పరిశీలించారు. ఆరోగ్యశాఖ మాత్యులు హరీష్‌రావు పల్లె దవఖానను రాయినిగూడెం లో ప్రారంభించే కార్య క్రమం షెడ్యూల్‌లో ఉండటంతో అదనపు కలెక్టర్ రాయినిగూడెం గ్రామం వచ్చి దవఖాన పరిస్థితిని ఇతర విషయాలను పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులను, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం, మండల తహసిల్దార్ కార్తీక్, ఎంపిడివో వనజ, మండల వైద్యాధికారి నరేష్, సర్పంచు దోసపాటి స్వరూపబిక్షం, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌కు ఘన సన్మానం

అడవిదేవులపల్లి మే 25 ప్రభాతవార్త



మండల నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన గుగులోతు దేశ్యనాయక్‌ను గురువారం మండలకేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఎంపిపి బాలాజీనాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మండల ప్రజాప్రతినిధులతో కలిసి మండలపరిధిలో ఉన్న సమస్యలపైతహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దేశ్యనాయక్ మాట్లాడుతూ మండలంలో ఏమైనా భూసమస్యలు ఉంటే త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మండలంలో ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను తెలియపరిస్తే పరిష్కారం చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో జిలకరకుంటతండా సర్పంచ్ కుర్ర పకీరా, గోనెతండా సర్పంచ్ స్వామి, ఉల్చాయపాలెం ఉపసర్పంచ్ స్వా మినాయక్, రాగడప ఎంపిటిసి అనిల్‌నాయక్, ఉలా ్చయపాలెం యూత్‌లీడర్ సైదానాయక్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన పంచాయితీ కార్యదర్శులు

*మోతె, మే 25, ప్రభాతవార్త:*



జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులేషన్ చేయాలని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల జేపీఎస్‌లు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని సిరికొండ గ్రామంలో మండల పంచాయితీ కార్యదర్శులు స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఔట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను కూడా జూనియర్ పంచాయితీ కార్యదర్శులతో పాటు రెగ్యలర్ చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శుల మండల అద్యక్షులు సొందు, సతీష్‌రెడ్డి, పూర్ణచంద్, సురేస్, తిరుపతి, మురళి, సంపత్, నాగలక్ష్మి, సింధు తదితరులు పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహిస్తున్న మంత్రి

*పెన్‌పహాడ్, మే 25, ప్రభాతవార్త:*



రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి జిల్లాలో యువతను ప్రోత్సహించి వారి బంగారు భవితకు బాటలు వేస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు గార్లపాటి స్వర్ణ శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన యువకులు, క్రికెట్ క్రీడాకారులు తమకు క్రికెట్ కిట్ కావాలని మంత్రి దృష్టికి తీసుకొని వచ్చిన వెంటనే తన క్యాంపు కార్యాలయంలో క్రికెట్ కిట్ అందజేశారని అన్నారు. ప్రతి ఒక్కరిని అభిమానించి వారి ఇబ్బందులను, అవసరతలను తెలుసుకొని సహాయాన్ని అందిస్తున్నారని ఇలాంటి ప్రజా ప్రతినిధి ఇంతరకు ఈ నియోజకవర్గంలో లేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి వెంకన్న, ఆలయ కమిటీ అద్యక్షులు దాచేపల్లి సుధాకర్, నాయకులు నల్లపు శ్రీనివాస్, గుండు సతీష్, మామిడి నవీన్, గార్లపాటి శివారెడ్డి, లోడంగి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగు విత్తనాలు

*తుంగతుర్తి 25 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో రైతులకు అవసరమైన జీలుగు విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ సొసైటీ చైర్మెన్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ జీలుగు విత్తనాలు 233 బస్తాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. 30 కిలోల బస్తాకు రూ.843 ధర ఉందని విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, భూమి పాస్ బుక్ జీరాక్స్ కాపీలను తీసుకోని సొసైటీలో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో సిఈఓ వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*అర్వపల్లి 25 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ కోరారు. గురువారం మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానం సుజాత యాదగిరి, ఉప సర్పంచ్ కేసాని రామనర్సయ్య, డాక్టర్ ఆఫ్రిన్, ఆప్తో మెట్రీషియన్ రోజా రాణి, వార్డు సభ్యులు కాటబత్తిని లక్ష్మినర్సు, అంగనివాడీ టీచర్ పద్మ, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

*మోతె, మే 25, ప్రభాతవార్త:*


గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని సిరికొండ గ్రామంలో రూ.97 లక్షల అభివృద్ధి పనులను ప్రారంబోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవాళ తెలంగాణలో జరుగుతున్నదని, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇంతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 67 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గోదాములను ప్రారంభించారు. ఈ గోదాములను రైతులు అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరికొండ సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకటరెడ్డి, మండల



పార్టీ అద్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ సావిత్రమ్మ, సర్పంచ్ల పోరం అద్యక్షులు పొనుగోటి నరసింహారావు, ఎంపీటీసీల పోరం అద్యక్షులు కాంపాటి వెంకన్న, గ్రామశాఖ అద్యక్షులు శివరంజన్‌రెడ్డి, మండల యూత్ అద్యక్షులు పాషా, సర్పంచులు కోటేష్, రమేస్, గుండాల గంగులు, శ్రీనివాస్‌రెడ్డి, గాంధీ, బానోత్ వెంకన్న, బాబు, స్వాతి, నాగార్జున, ఎంపీటీసీలు మద్ది మదుసుదన్, సంద్ర మదు, నాయకులు మిక్కిలి నేని సతీష్, రామకోటి, మండల ఉపాధ్యక్షులు కారింగుల శ్రీనివాస్‌గౌడ్, దేవల, పిట్టల నగేష్, నరేస్, మదు, నవీన్, ముకేస్, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహా మహోత్సవాల్లో పాల్గొన్న ఎంపిపి

*అర్వపల్లి 25 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన గోంద్ర మల్లయ్య కుమారుడు గోంద్ర రాజు-సంధ్య, కుంచమర్తి గ్రామానికి చెందిన గోళ్ల రమేష్ కుమార్తె మహేశ్వరి-సతీష్‌ల వివాహా మహోత్సవంలో ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుంచమర్తి గ్రామశాఖ అధ్యక్షుడు దుబ్బాక ఎల్లంరాజు, రైతు కో ఆర్డినేటర్ గుండె ఈశ్వర్, బిఆర్ఎస్ నాయకులు తొట్ల శ్రీను, బోడ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వానకాలం పంటలపై రైతులకు అవగాహన కల్పించిన కేవీకే శాస్త్రవేత్తలు

*మోతె, మే 25, ప్రభాతవార్త:*

మండలంలోని రావిపహాడ్ గ్రామంలో రాబోయే వానకాలం పంటల సాగు యాజమాన్యం పద్ధతులపై అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారు గురువారం నాడు రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు సీనియర్ సైంటిస్టు అండ్ హెడ్ ఇంచార్జి బి. లవకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు, యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయి. పంట మార్పిడి అవశ్యకత, సమగ్ర వ్యవసాయ విదానాలు, వేసవి దుక్కులు వల్ల కలిగే లాభాలు, మిశ్రమ పంటల సాగు ద్వారా అధిక దిగుబడిని ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. రసాయన ఎరువుల పై ఖర్చు తగ్గించి, సేంద్రియ వ్యవసాయంపై రైతులు మళ్లాలని అన్నారు. సిహెచ్ నరేష్ ఉద్యాన శాస్త్రవేత్త మాట్లాడుతూ వివిధ కూరగాయ పంటలలో యజమాన్య పద్ధతులు, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేసినట్లయితే మంచి కూరగాయలు, పండ్ల మొక్కలు గురించి వివరించారు. మృతిక శాస్త్రవేత్త ఏ. కిరణ్ మాట్లాడుతూ భూసార పరీక్షకి మట్టిని సేకరించి విధానం, వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వలన ఉపయోగం, వాడకంలో రైతులకు కలిగే లాభాలను తెలిపారు. డి ఆదర్శ్ సస్య రక్షణ శాస్త్రవేత్త ప్రధాన పంటలలో ఆశించే పురుగుల, తెగుళ్ల



నివారణకై సమగ్ర యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. అందుకు కావాల్సిన ఉత్పత్తులు కేవీకేలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమాల్లో కేవీకే శాస్త్రవేత్తలు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మానేజర్ సీహెచ్ వరహాలు, 65 మంది రైతులు పాల్గొన్నారు.

## పీర్‌సాహెబ్‌గూడెంకు అందని మిషన్ భగీరధ నీరు

*నేరేడుచర్లరూరల్ మే 25 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం కందులవారిగూడెం గ్రామపంచాయితీపరిధిలోని పీర్‌సాహెబ్‌గూడెంకు మిషన్ భగీరథ నీరు రావడం లేదని బిఎస్‌పి జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఆయన గురువారం పీర్‌సాహెబ్‌గూడెంలో మిషన్ భగీరథ నల్లాలను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ రా ష్ట ప్రభుత వ్ం రూ.40వేల కోట్లతో చేపట్టినమిషన్ భగీరథ నీరు చాలా గ్రామాలకు అందడం లేదని ఆరోపించారు. కేవలం కాంట్రాక్టర్ల కమీషన్ కోసమే మిషన్ భగీరథ ప్రవేశపెట్టారని, భగీరథ నీరు రాని విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పటి ్టంచుకోవడంలేదన్నారు. ఈ కార్య క్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ ఉపాధ్యక్షులు జిలకర



రామస్వామి, సురేందర్, షేక్ ఇక్బాల్ తదిత రులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనను అడ్డుకుంటాం

### -అభివృద్ధి పేరుతో బిఆర్ఎస్ మోసం: వేణుగోపాల్‌రెడ్డి

*మిర్యాలగూడ క్రైం, మే 25 ప్రభాతవార్త*

అభివృద్ధి పేరుతో బిఆర్ఎస్ మోసం చేస్తుందని, ఎన్నికల సమయంలో ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలతో జిమ్మిక్కులు చేస్తున్నారని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, నల్లగొండ డిసిసి జిల్లా ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మబోయిన అర్జున్, యూత్ కాంగ్రెస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సిద్దూనాయక్‌లు అరోపించారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 26న అభివృద్ధి పేరుతో శంకుస్థాపనలు , ప్రారంభోత్స వాలకు విచ్చేయునున్న మంత్రుల పర్యటనను అడ్డుకుంటామని వారు పేర్కొన్నారు. మిర్యాలగూడ పట్టణంలో అండర్ డ్రైనేజీ పనులు నేటి వరకు పూర్తి కాలేదని, అంతర్గత రోడ్లు అంతంత మాత్రమే ఉన్నాయని, తాగునీటి సమస్యతో



పలువురు ఇబ్బందిపడుతున్నారని వాపోయారు. ఇందిరమ్మకాలనీలో కమ్యూనిటీహాల్‌లోనే బస్తీ దావఖాన ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. బినామిలతో కాంట్రాక్ట్ పనులు చేస్తున్నారని, తమ ప్లాట్ల వద్ద రోడ్లు వేసుకుంటున్నారని అరోపించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, మండల మైనార్టీసెల్ అధ్యక్షులు గౌస్, నాయకులు గుంజ శ్రీను తదితరులు పాల్గొనారు.

# బిజెపి నూతన కమిటీ ఎన్నిక

*తిరుమలగిరి 25 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో తిరుమలగిరి మున్సిపాల్టీకి చెందిన మూల వెంకట్‌రెడ్డిని జిల్లా కార్యవర్గ సభ్యునిగా మరియు 2వ వార్డు కౌన్సిలర్ చిర్రబోయిన హనుమంతు యాదవ్‌ను తిరుమలగిరి మున్సిపాల్టీ అధ్యక్షుడిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా ఇన్‌చార్జి చాడ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి, హనుమంతు యాదవ్



మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ విధి విధానాలకు లోబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# దళిత బంధు డబ్బులు కాజేసిన ఘనులు

*తిరుమలగిరి 25 ప్రభాతవార్త*



తిరుమలగిరిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన చింతపల్లి జక్కయ్యకు సంబంధించిన దళిత బంధు డబ్బులు కొందరు వ్యక్తులు కాజేశారని లబ్దిదారుని తల్లి ఈరమ్మ తెలిపారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తన కుమారుడైన జక్కయ్య పేరుతో మంజూరైన దళిత బంధు డబ్బులు కాజేసి తమకు అన్యాయం చేశారని వాపోయారు. ఈ విషయంపై తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 16న ఫిర్యాదు చేశామని తెలిపారు. ఉన్నతాధికారులు విచారణ జరిపి దళిత బంధు డబ్బులు తమకు చెందేలాగా న్యాయం చేయాలని కోరారు.

# బాధితునికి ఆర్థికసాయం అందజేత

*నూతనకల్ 25 ప్రభాతవార్త*



మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన జుజ్జురి రమేష్ సూర్యాపేటలోని సిటీ న్యూరో హాస్పటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారిని గురువారం పరామర్శించి తుంగతుర్తి శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు వారికి సర్పంచ్, పిఏసిఎస్ చైర్మన్ కనకటి సునిత వెంకన్న రూ.10,000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి జక్కి పరమేష్, ఉప సర్పంచ్ మన్నెం రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు పెద్దింటి మధు, కాట్ల సైదులు, శ్రావణ్‌కుమార్, నగేష్, గణేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ళ అక్షర భారతి గ్రంథాలయానికి విరాళం

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం కూరెళ్ల గ్రామంలో అక్షరాభారతి గ్రంధాలయాన్ని పూర్వ విద్యార్థి కొత్తోజు జగదీష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అభివృద్ధి కోసం ప్రతి సంవత్స రానికి రూ.10వేలు, వీక్లీ మాక్సిన్ విరాళి ఇస్తానన్నారు. కూరెళ్ళలోని విద్యార్థులు గ్రంధాలయంలోని పుస్తకాలను చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఎలకల చంద్రయ్య (పెదగాని) గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారులు ఎరుకుల వెంకటేశ్వర్లుగౌడ్, ఎరుకల నర్స య్యగౌడ్ ఈనాడు పేపర్ సంవత్స రం చందా ఇస్తానని అన్నారు. శ్రీరామోజు అంజయ్యచారి స్వతంత్ర్యం జ్ఞాపకార్థంగా వారి కుమారుడు శ్రీరామోజు ఉత్తరాచారి కూరెళ్ళ అక్షర భారతి గ్రంధాలయానికి నమస్తే తెలంగాణ పేపర్ సంవత్స రం చందా ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో



గ్రంధాలయ చైర్మన్ రమేష్, శ్రీరామోజు ఉత్తరాచారి, ఎరుకుల నరసింహా, ఎరుకల స్వామి, భాషబోయిన లింగయ్య, ఉప్పల నరసింహకందుల సంతోష్, మారుపాక వెంకటేష్ ఉన్నారు.


# బిజెపి నూతన కమిటీ ఎన్నిక

*తిరుమలగిరి 25 ప్రభాతవార్త*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో తిరుమలగిరి మున్సిపాల్టీకి చెందిన మూల వెంకట్‌రెడ్డిని జిల్లా కార్యవర్గ సభ్యునిగా మరియు 2వ వార్డు కౌన్సిలర్ చిర్రబోయిన హనుమంతు యాదవ్‌ను తిరుమలగిరి మున్సిపాల్టీ అధ్యక్షుడిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, జిల్లా ఇన్‌చార్జి చాడ శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి, హనుమంతు యాదవ్ మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ విధి విధానాలకు లోబడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.


# నేడు ద్విచక్రవాహనాల వేలం: ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా

*మిర్యాలగూడ క్రైం, మే 25 ప్రభాతవార్త*

మిర్యాలగూడ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన ద్విచక్రవాహనాలను ఈనెల 26న ఉదయం 11గంటలకు స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లో బహిరంగ వేలం వేయనున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ నజీర్‌పాషా తెలిపారు. గురువారం స్థానికంగా అయన మాట్లాడుతూ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి అదేశాల మేరకు నాలుగు మోటర్ సైకిళ్లను బహిరంగ వేలం వేయనున్నందున అసక్తి గల వారు అదనపు సమాచారం కొరకు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

# ఎంసెట్‌పలితాల్లో..రాష్ట్రస్థాయిలో అగ్రభాగాన నిలిచిన కెఎన్‌ఎల్ విద్యార్థులు

*మిర్యాలగూడ అర్బన్, మే 25 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రస్థాయి ఎంసెట్‌లో గురువారం ప్రకటించిన ఫలితాలలో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన కెఎల్‌ఎన్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో సత్తా చాటారు. ఎంసెట్‌లో కెఎల్‌ఎన్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అగ్రభాగాన నిలిచారు. కళాశాలకు చెందిన వి.పూజాశ్రీ-1089 ర్యాంక్, అర్.అక్షయ-1452, సిహెచ్ సృజిత రెడ్డి-4695, ఎ.సాయివిశ్వ-5350, ఎం.తపస్వి-5830, ఎం.శ్రీజ-6252, అర్.అఖిల-6972 ర్యాంకులతో పాటు పదివేల లోపు 10మంది, 20వేల లోపు 20మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని కరస్పాండెంట్ బి.కిరణ్‌కుమార్, డైరెక్టర్లు టి.నరేందర్‌రెడ్డి, పిఎల్‌ఎన్‌రెడ్డి, హన్మంతరెడ్డిలు తెలిపారు. ర్యాంకులు సాధించిన వారికి కళాశాల యాజమాన్యం అభినందించి స్వీట్లు తినిపించారు.

# రాష్ట్రస్థాయిలో సత్తాచాటాలి: ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ

*మిర్యాలగూడ రూరల్, మే 25 ప్రభాతవార్త*



జిల్లాస్థాయి సిఎం కప్ బాక్సింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చి బంగారు పతకం సాధించిన గుణాకర్ రాష్ట్రస్థాయిలో సత్తాచాటాలని బిఅర్ఎస్ యువనేత, ఎన్‌బిఅర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. గురువారం గుణాకర్‌ని మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అయన మాట్లాడుతూ సిఎం కెసిఅర్ క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సా హిస్తున్నారని, క్రీడాకారులు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, చిట్టిబాబు, కోచ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జేపిఎస్‌ల సర్వీస్ క్రమబద్ధీకరణ పట్ల హర్షం

*మిర్యాలగూడ రూరల్, మే 25 ప్రభాతవార్త*



స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం కెసిఅర్, మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుల చిత్రపటాలకు ఉద్యోగులు పాలాభిషేకం చేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జెపిఎస్) సర్వీసును క్రమబద్ధీకరించడం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శైలజా, జానకిరాములుయాదవ్, చందర్‌నాయక్, శ్రీనివాస్. అనిత, బీరవోలు రవీందర్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రజలకు సాగు,తాగు నీటి వసతుల కల్పన

చందంపేట,25మే,(ప్రభాతవార్త):
చందంపేట, నేరేడుగొమ్ము మండలాల ప్రజలకు వేసవిలో ఇబ్బందులు లేకుండా సాగు,తాగు నీరు అందిస్తున్నట్లు దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. గురువారం డిండి ప్రాజెక్టు నుండి చందంపేట మండలం బండమీది తండా వద్ద బడెసాయబ్‌కుంటను చందంపేట గేట్‌వద్ద కాల్వ ద్వారా వస్తున్న నీటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందంపేట, నేరేడుగొమ్ము మండలాల్లోని చెరువులు,కుంటలు త్వరితగతిన నింపాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యం అని అన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌ది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు యాసాని రాజవర్ధన్‌రెడ్డి, రమావత్ మోహన్‌కృష్ణ, గోసుల అనంతగిరి,బొద్దికూరా మహాలక్ష్మయ్య, కొర్ర రమేష్ బొడ్డుపల్లి కృష్ణ,నగిళ్ల మహేష్,శోభన్, సైదులు, బుయ్య మహేష్, కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.



## నూతన బొడ్డ్రాయి మహోత్సవం

చందంపేట,25మే,(ప్రభాతవార్త):
చందంపేట మండలం కోరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సంస్కృతికి ప్రతిభింబం నాభిశిల ఉత్సవం అని అన్నారు. ప్రజలను రక్షించే పొలిమేర దేవతలను ఈ సందర్భంగా పూజించుకోవడం శుభదాయకం అని,బ్రహ్మ,విష్ణుమహేశ్వరుల ప్రతి రూపం నాభిశిల అన్నారు. వేల సంవత్సరాలుగా గ్రామ నిర్మాణంలో అత్యంత పవిత్రంగా పూజించే ఆది దేవుడి ప్రతిరూపం నాభిశిల అని అన్నారు.ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి,బిబిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు యాసాని రాజవర్ధన్‌రెడ్డి,రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,రమావత్ మోహన్‌కృష్ణ, గోసుల అనంతగిరి, బొద్దికూరా మహాలక్ష్మయ్య, బొల్లు రామకృష్ణ, కొర్ర రమేష్,గన్నెబోయిన మల్లేష్ యాదవ్, విఠల్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ,నగిళ్ల మహేష్,శోభన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బాబోయ్ కుక్కలు

...చండూరు మున్సిపాలిటీలో కుక్కల బెడద
..బయటకు పిల్లలను పంపించాలంటే భయపడుతున్న జనం
. కుక్కల బెడదనుండి రక్షించాలని విజ్ఞప్తి

చండూరు,25మే,(ప్రభాతవార్త):
మున్సిపల్ రహదారివెంట కుక్కల బెడద ఎక్కువైయ్యాయి. అవి పిల్లల వెంబడి ,ద్విచక్రవాహనదారులను వెంటబడటంతో బండిమీదనుండి కిందపడిన సంఘటనలు పలుచోటు చేసుకున్నాయి.గ్రామాలలో కుక్కలు రోజురోజుకూ విజృంభిస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. వీధి కుక్కల బెడద ఎక్కువ కావడంతో వాహనదారులు , బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాలలో ప్రధాన రహదారుల వెంట గుంపులు,గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. చండూరు,బంగారిగడ్డ, ఉడతలపల్లి, బోడంగిపర్తి, తాస్కానిగూడెం,తదితర గ్రామాలలో కుక్కల సంచారం ఎక్కువగా ఉండనిస్థానికులు వాపోతున్నారు. గ్రామ పరిసరాలలో మద్యాహ్నం,రాత్రి సమయాలలో కుక్కలు సంచరిస్తూ, స్వరవిహారం చేస్తూ ప్రధాన రహదారుల వెంట తిరుగుతూ బండిపై వెళ్లేవారిని కిందపడేవరకు వెంబడిస్తున్నాయి. బండి ఆపినా వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి.కుక్కల బెడదను ఆపకుంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాలివస్తుందని ప్రజలు అంటున్నారు. ఈ కుక్కల దాడిలో పలువురు గాయపడి చికిత్స పొందుతున్న సంఘటనలు చాలా ఉన్నాయి.పిల్లలను పాఠశాలకు పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. గ్రామ పంచాయితి సర్పంచులు, పాలకవర్గం, మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకుని కుక్కల బెడదనుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



## చీరల పంపిణీ

చిట్యాల, మే 25 (ప్రభాతవార్త)



మాజీ సమితి ప్రెసిడెంట్ చిట్యాలకు చెందిన ఇమ్మడి నర్సయ్య భార్య రాములమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు, ఆర్యవైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ గురువారం మున్సిపల్ సిబ్బంది 30 మందికి చీరెలు పంపిణీ చేశారు. చిట్యాలలోని విజయ్‌కుమార్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందికి చీరెలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరులు ఇమ్మడి కృష్ణమూర్తి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, ఇమ్మడి రమేష్, ఇమ్మడి కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## అమ్మాయి ఇంటికి వెళ్ళిన యువకుడిని కొట్టి చంపిన బంధువులు

గుర్రంపోడ్, మే25, (ప్రభాతవార్త):



గుర్రంపోడ్ మండలం కొప్పోలు గ్రామానికి చెందిన యువతిని సంతోష్ అనే యువకుడు కట్టంగూర్ మండల దుగినెల్లి గ్రామానికి చెందిన అతను పలుమార్లు అమ్మాయిని వేధించడం జరిగింది. అమ్మాయి బంధువులు అందరూ హెచ్చరించిన తీరు మార్చుకోలేదు. గురువారం రోజున ఎవరు లేరు సమయంలో కొప్పోలు గ్రామంలోని అమ్మాయి ఇంటికి వచ్చాడు. అది గమనించి సమీప బంధువులు కోపంలో కర్రలతో కొట్టి చంపారు.

## అంబేద్కర్ విగ్రహంకు భూమి పూజ

చందంపేట,25మే,(ప్రభాతవార్త):



పోలేపల్లి ఎక్స్ రోడ్ వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు పోలేపల్లి గ్రామ యువకులు, పెద్దలు అంతా కలిసి గురువారం భూమి పూజ చేశారు. అంబేద్కర్ ప్రజలకోసం చేసిన త్యాగాలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామ గ్రామాన అంబేద్కర్ గురించి తెలియపడచం ప్రతి ఒక్క బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అందుగుల సైదులు, నాగిళ్ల వెంకటయ్య, నాగిళ్ల మహేష్,నాగిళ్ల రవి, చిన్నపెద్దులు, రాఘవేందర్, గోపి, విజయ్ ,శివ, బాస్కర్, నాగరాజు, లవకుమార్, ప్రవీణ్,మధు, తదితరులు పాల్గొన్నారు.

## మేలైన వంగడాలను సాగు చేసుకోవాలి

త్రిపురారం,25మే,(ప్రభాతవార్త):



రైతులు వ్యవసాయంతో పాటు,వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలని,అందులో భాగంగా చేపట్టే కూరగాయల సాగులో మేలైన వంగడాలను నాటాలని అసిస్టెంట్‌ప్రొఫెసర్ కె. సంధ్యారాణి అన్నారు. కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో కూరగాయల సాగు,మార్కెటింగ్, యాజమాన్య పద్ధతులలో శిక్షణ ముగింపులో భాగంగా గురువారం ఉద్యానవన పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, మార్కెటింగ్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె కూరగాయ సాగులో అవలంభించవలసిన పద్ధతులు, అధిక దిగుబడుల కోసం విత్తుకునే సమయం,అంతర్‌కృషి తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, సాయికిరణ్,రాములమ్మ,పల్లవి, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పోస్టుల ధరఖాస్తుకు సతాయించిన సర్వర్

### ఈ నెల 24తో ముగిసిన గడువు

చిట్యాల రూరల్, మే 24 (ప్రభాతవార్త)
గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పోస్టులకు ధరఖాస్తు చేసుకునేందుకు చిట్యాల మండలంలో పలువురు అభ్యర్థులు తంటాలు పడ్డారు. పీజీటీ, టీజీటీ, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి గత నెలాఖరున అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. ధరఖాస్తుకు ఈ నెల 24 చివరి రోజు కావడంతో మండలంలో పలువురు అభ్యర్థులు ఇంటర్నెట్ సెంటర్‌కు వెళ్లారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సర్వర్ సతాయించింది. ఓ వైపు చివరి తేదీ ముగిసే సమయం దగ్గర పడుతుండడంతో అభ్యర్థులు ఇంటర్నెట్ సెంటర్ల వద్ద పడిగాపులు గాశారు. అయినా చాలా మందికి ఫలితం లేకుండా పోయిందని అభ్యర్థులు పేర్కొన్నారు. చివరి రోజున మొత్తం ఒకటి, రెండు మాత్రమే పూర్తి చేశామని నెట్ కేంద్రం నిర్వాహకులు తెలిపారు. అంతకు ముందు ఒకటి, రెండు రోజులుగా ఇలాంటి సమస్య తలెత్తిందని, గడువును పొడిగించాలని పలువురు అభ్యర్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# యాదాద్రీశుని సేవలో ఎమ్మెల్సీ చిన్నపురెడ్డి

## -శ్రీస్వామి వారికి బంగారు శఠగోపం నిమిత్తం రూ.62లక్షలు విరాళం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై గల శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని గురువారం ఎమ్మెల్సీ చిన్నపురెడ్డి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థాన ప్రాంగణానికి చేరుకున్న వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు ఘనంగా శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చిన్నపురెడ్డి శ్రీస్వామి వారికి బంగారు శఠగోపం నిమిత్తం రూ.62లక్షల విరాళాన్ని డీడీ రూపంలో దేవస్థాన అధికారులు, సూపరింటెండెంట్ ఉడెపు రాజు, నరేష్‌లకు అందజేశారు.



# మృతుల కుటుంబానికి పడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వల్లపు యాదమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం, గంధమల్ల గ్రామానికి చెందిన కరకపట్ల చంద్రమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో ఆమె కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని గురువారం పడాల ఫౌండేషన్ చైర్మన్ పడాల శ్రీనివాస్, బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జక్కుల వెంకటేష్‌యాదవ్, బూత్ అధ్యక్షుడు తాటికొండ నరసింహులు, కానుగంటి భాస్కర్‌యాదవ్, ఒరిగి మహేందర్, కనకరాజు, కొత్త నరేష్, చికోటి కృష్ణ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బూత్ అధ్యక్షుడు ఆలేటి రాందాస్, బచ్చలి గోపి, నాగాయపల్లి శంకరయ్య, బోళ్ళ జాంగిర్, గడిపెన నరసింహులు, స్థాపకిష్టయ్య, బోళ్ళ పాండు, తదితరులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తుర్కపల్లి, ప్రభాతవార్త :

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్పంచ్ నాగారం మహేందర్ కోరారు. గురువారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కంటి సమస్యలు ఉన్న వారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమేష్‌నాయక్, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశావర్కర్‌లు మంగ, భాగ్యలక్ష్మి, వనజ, సంతోష, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల గోడౌన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో గల శ్రీవెంకటేశ్వర ఫర్టిలైజర్స్ గోదాములను జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, యాదగిరిగుట్ట డివిజన్ వ్యవసాయ అధికారి పద్మావతి గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ స్టాక్ రిజిష్టర్ పరిశీలించారు. ఎరువుల శాంపిల్స్‌ను తీసి టెస్టింగ్‌కు పంపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి పాల్గొన్నారు.

# సిఎం కప్‌కి ఎంపికైన క్రీడాకారులు

మోత్కూరు ప్రభాతవార్త:





జిల్లాలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సిఎం కప్ క్రీడాపోటీలలో సెక్రెడ్ హైస్కూల్‌కు చెందిన క్రీడాకారులు 22, 23, 24 తేదీలలో జరిగిన పోటీలకు ఎండి.ఆయుష కబడ్డీ, బి.అభినయ ఫుట్‌బాల్‌లో ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ తానయ్య, పీఈటీ మోత్కూరు యాదయ్య తెలిపారు. వీరు ఈనెల 28,29,30 తేదీలలో జరగబోయే రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలలో పాల్గొంటారని పీఈటీ మోత్కూరు యాదయ్య తెలిపారు.

# మృతుని కుటుంబానికి నార్ముల్ మదర్ డెయిరి ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని పాముకుంట పాల సొసైటీకి చెందిన సొసైటీ డైరెక్టర్ పొన్నెబోయిన జహంగీర్ 4 రోజుల క్రితం బైక్‌పై నుండి పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించగా గురువారం నార్ముల్ మదర్ డెయిర్ నుండి రూ.5వేలు, సొసైటీ నుండి రూ.5వేలు, మొత్తం రూ.10వేలు, స్థానిక డెయిరి మేనేజర్ అంబాల రవీందర్, సొసైటీ చైర్మన్ రాపోలు అంజిరెడ్డి ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు చిగుళ్ల రాములు, గడ్డం కుమార్, గుంటి స్వామి, గొడుగు కర్ణాకర్, చిగుళ్ల బాలయ్య, రాపోలు వసంత, గొడుగు చంద్రమ్మ, నీలం అశోక్, డెయిరి సూపర్‌వైజర్ డి.రాములు, రమేష్, యాకుబ్, పాడి రైతులు పాల్గొన్నారు.



# పిల్లలకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేత

అర్వపల్లి 25 ప్రభాతవార్త



జాజిరెడ్డిగూడెం సిఎస్ఐ చర్చిలో పిల్లలకు ఆటల పోటీలు క్రమశిక్షణతో 14 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులు అనంతరం పిల్లలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. దిశ గ్రామీణ అభివృద్ధి సంస్థ చైర్మెన్ డా.గొల్లబోయిన అంబేద్కర్ తల్లి పుష్పలత జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు విలియమ్స్, జ్యోత్స్న, రెంటాల కరుణకుమార్, టీచర్లు శీల, నరేష్, సైదులు, సౌందర్య, యేసు మని, లక్ష్మి, వెంకటమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అర్వపల్లి 25 ప్రభాతవార్త



అర్వపల్లిలోని చైతన్యభారతి పాఠశాలలో 1999-2000 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, సోమయ్య, చంద్రశేఖర్, రంగయ్య, శ్రీనివాస్, యాదగిరి, ఏ.శ్రీనివాస్, రామ్మూర్తి, పూర్వ విద్యార్థులు సరిత, సైదులు, బి.సైదులు, స్వాతి, రవళి, మల్లేష్, వెంకన్న, షరీఫ్, రాధిక, అంజి, రేణుక, రజిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ యోగ శిరిడి సాయి మందిరంలో అన్నదాన కార్యక్రమం

అర్వపల్లి 25 ప్రభాతవార్త



అర్వపల్లిలోని శ్రీ యోగ శిరిడి సాయిబాబా మందిరంలో పర్సాయపల్లి గ్రామానికి చెందిన కొప్పుల భరత్‌రెడ్డి-ప్రభావతి దంపతులు గురువారం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయిరాం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

నూతనకల్ 25 ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో చోటు చేసుకుంది. రైతు చలిగంటి మల్లయ్య తన వ్యవసాయ పొలంలో రోజువారిగా మేపుతుండగా ఎద్దుకు కరెంట్ వైర్ తగిలి విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.80,000 విలువ చేసే కాడి ఎద్దు మృతి చెందడంతో రైతు బోరున విలపించారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# దత్తాయపల్లిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో జరిగిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి బోరెడ్డి అయోధ్యరెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్, కాంగ్రెస్ నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని స్థానిక ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల వెంకటేష్‌గౌడ్, మీసం రాజయ్య, గడ్డమీది యాదగిరి, అరిగే మహిపాల్, నల్ల బాలకృష్ణ, గొప్ప జలంధర్‌రెడ్డి, బంగారు రెడ్డి, విజయసింహారెడ్డి, సురేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు వేగవంతం చేయాలి

**శాలిగౌరారం 25 ప్రభాతవార్త**



ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని డిఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని ఏఎంసి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకమైన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట డిటిసిఎస్ జావిద్, లారీ అసోషియేషన్ కాంట్రాక్టర్ యాదయ్య, పిఎస్ఎస్ శాలిగౌరారం సిఈఓ ఆంజనేయులు, సెంటర్ ఇన్‌చార్జి కర్నాటి శంకర్ ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి బియ్యం అందజేత

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట గ్రామంలో మరణించిన సంగెం బుచ్చమ్మ కుటుంబానికి గురువారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మధు, రాములు, కర్ణాకర్, పరశురాములు, రమేష్ గౌడ్, నాని, కనకయ్య, అవినాష్, వేణు, వినయ్, ప్రశాంత్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చల్లూరులో పడాల శ్రీనివాస్ సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



మండలంలోని చల్లూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మద్ది కలమ్మ కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఆ కుటుంబానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పడాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి, ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్ నేతృత్వంలో 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ పెంట నాగరాజు, బూతు అధ్యక్షులు చాప మల్లేశం, ఉప్పల కిరణ్, పెంట రామకృష్ణ, మహేశ్వరం గణేష్, పెంట దశరథ, పెంట శ్రీహరి, పెంట లక్ష్మీనారాయణ, గుంటి నరేష్, చిక్కుడు కరుణాకర్, పెంట శ్రీనివాస్, మండల ప్రచారక సామల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వల్లేపు యాదమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ద్వారా 50 కిలోల బియ్యాన్ని గురువారం ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్ సహకారంతో ఓబీసీ మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లెపు రమేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ వల్లెపు శ్రీను, వల్లెను నరేష్, ఆలకుంట లక్ష్మణ్, వల్లపు ఐలేష్, వల్లపు చంద్రం, బోదాస్ శంకరయ్య, శ్రీకాంత్, ఉమేష్, లక్ష్మణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగారి

**రాజాపేట ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో చింతం సత్తయ్య ఇటీవల మరణించగా గురువారం కుమారుడు రాజు కుటుంబ సభ్యులను తెలంగ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రీతం నాగారి, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, జిల్లా కార్యదర్శి బెడిద నర్సింలు, ఎస్సీ సెల్ నాయకులు అర్వపల్లి మండపాటి అధ్యక్షులు నరేష్,

# రేణిగుంటను సందర్శించిన డిఆర్‌డిఏపీడి

**రాజాపేట ప్రభాతవార్త:**



మండలంలోని రేణిగుంట గ్రా మాన్ని గురువారం డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి సందర్శించారు. గ్రామంలోని నర్సరీని, స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మూడు వాల్ పెయింటింగ్‌ను పరిశీలించారు. నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్‌రావు, ఎంపీఓ దినకర్, ఈసీ, టీఏ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

**గుండాల ప్రభాతవార్త:**



మండలంలో పరిపడగా గ్రామంలో చనిపోయిన సజ్జనం సోమయ్య కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం, అలాగే ఇంద్రాల బాలచందర్ కుటుంబానికి రూ.5వేలను మృతుల కుటుంబాలకు స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ఆర్థిక సాయం అందజేసి బాధితులను అక్కున చేర్చుకోవడానికి ముందుకు రావడం అభినందనీయమని బీఆర్ఎస్ నాయకులు కొనియాడారు. గ్రామశాఖ అధ్యక్షులు అనంతల చంద్రశేఖర్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, ఉపసర్పంచ్ తోటకూరి శ్రీనివాస్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు దుడుకు ఉప్పలయ్య, మాజీ ఎంపీటీసీ, రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ బోయిని రాంమల్లు, మాజీ సర్పంచ్ వెంగల రాఘవులు, ప్రధాన కార్యదర్శి గజ్జలి నాగరాజు, వార్డు సభ్యులు సరిత సోమయ్య, పానుగంటి మంజుల, పరుశరాములు, ఇంద్రాల యాకమ్మ, సుధాకర్ సీనయర్ నాయకులు బూడిద వెంకటయ్య, కొండబోయిన చంద్రయ్య, గోల్కొండ బిక్షపతి, పానగంటి యాదగిరి, జట్టంగి మల్లేష్, గోల్కొండ రవి, పానుగంటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్ శ్రీవాణి

**భువనగిరి ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని 35వ వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీవాణి మాట్లాడుతూ.. వార్డులో ప్రతి ఒక్కరు కంటి సామర్థ్యాన్ని పరీక్షించుకొని డాక్టర్ల సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. కంటి చూపు లోపము వృద్ధులకే కాకుండా చిన్న వయసులో ఉన్న ఎవరికైన కంటి చూపు మందగించడం, దూరం చూపు, దగ్గర చూపు లోపాలు ఉంటాయని, ఆహార పదార్థాల ద్వారా కంటి సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకున్న వారందరికీ కంటి అద్దాల మందులను అందజేశారు. కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసిన కౌన్సిలర్ శ్రీనివాణిని ప్రజలు అభినందించారు. కంటి వెలుగు పరీక్షల క్యాంపు మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, శ్రీను, రమేష్, స్వామి, క్యాంపు కోఆర్డినేటర్ బషీరుద్దీన్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వలిగొండ ప్రభాతవార్త:**

మండలంలోని మొగిళిపాక గ్రామంలో గ్రామపంచాయతీలో కారోబార్‌గా పనిచేస్తున్న బోలుగుల కుమార్ తండ్రి బోలుగుల నర్సింహ ఆనారోగ్యంతో మృతి చెందగా గురువారం మచ్చగిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి అతని కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బిక్షపతి, ఉపసర్పంచ్ నర్సింహ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బిక్షపతి, మొగిళిపాక నర్సింహ, విష్ణు, సత్యరాములు తదితరులు పాల్గొన్నారు.



## సాగర్‌ను సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి



నాగార్జునసాగర్, మే 25, ప్రభాతవార్త: నాగార్జునసాగర్‌ను గురువారం హైకోర్టు న్యాయమూర్తి ప్రియదర్శిని సందర్శించారు. ఆమె సాగర్ చేరుకోగానే జిల్లా న్యాయమూర్తి నాగరాజు స్వాగతం పలికారు. వీరితో పాటు జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల అధ్యక్షులు వీరబాబు, నాగార్జునసాగర్ సిఐ బీసన్న, ఎస్సై సురేష్ కోర్టు సిబ్బంది ఉన్నారు.

## జిల్లాలో 6లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం దాటిన ధాన్యం కొనుగోళ్ళు: అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు

### రైస్‌మిల్లర్లు, అధికారులతో కొనుగోళ్ళపై సమీక్ష



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : యాసంగి సీజన్‌లో జిల్లా 6లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేసి లక్ష్యం దాటి రాష్ట్రంలో ముందంజలో ఉందని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల తుది దశకు చేరుకున్నట్లు రైతులకు ఇబ్బంది లేకుండా రైస్ మిల్లర్లు మిగిలిన ధాన్యం దించుకునేందుకు సహకరించాలని అధనపు కలెక్టర్ కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అధనపు కలెక్టర్ ఛాంబర్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులు, డిఆర్‌డిఓ, సహకారశాఖ అధికారులు, లారీ ట్రాన్స్‌పోర్టు, కాంట్రాక్టర్లు, రైస్‌మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. అధనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 79వేల మంది రైతుల నుండి ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో సుమారుగా ఇంకా 50వేల నుండి 60వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉందని, ప్రతి మిల్లర్ కొనుగోలు కేంద్రం నుండి వచ్చిన ధాన్యం లారీల నుండి దిగుమతి చేసుకోవాలని ఆయన సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవించే అవకాశం వున్నట్లు మిల్లర్‌లు ధాన్యం అన్‌లోడ్ చేసుకుంటే వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాలు మూత పడతాయని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయ శాఖ తాలు, రాళ్ళు లేకుండా శుభ్ర పరిచిన ధాన్యంను కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల డియం. నాగేశ్వర్‌రావు, డిఆర్‌డిఓ కాళిందిని, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్, రైస్ మిల్లర్ అసోసియేషన్ నల్లగొండ యాదగిరి, మిర్యాగూడ నుండి శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ వినియోగదారుల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పెన్‌పహాడ్, మే 25, ప్రభాతవార్త: చీదేళ్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఎస్‌బీఐ వినియోగదారుల కేంద్రాన్ని ఖాతాదారుల సద్వినియోగం చేసుకోవాలని చీదేళ్ల బ్యాంక్ మేనేజర్ శ్రీదర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ వద్ద సీయస్‌సీ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌బీఐ ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దీనిద్వారా సేవింగ్ ఖాతాలు, రికవరీ డిపాజిట్లు, ఇన్స్యూరెన్సులు, పొందవచ్చు అన్నారు. సెంటర్ నిర్వాహకులు పేరూరి వెంకటేస్ ఫోన్ నెం: 9010344700 ద్వారా పూర్తి సమాచారం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మేనేజర్ డి. రాజు, జిల్లా ఇంచార్జి ప్రేమ్ చంద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### తెలంగాణ పండుగకు 105 కోట్ల నిధులు విడుదల

### కలెక్టర్ల కాన్షరెన్స్‌లో సీఎం కేసీఆర్

### కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి, రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహన్






భువనగిరి ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో జరపాలని కలెక్టర్లు ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కలెక్టర్లను ఆదేశించారు. నూతన సచివాలయంలో మొదటిసారిగా సీఎం కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి చేయాల్సిన పనులు, సాధించిన పురోగతిపై దిశా దశ నిర్దేశించారు. 9వ విడత హరితహారం, పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ, పోడు భూముల పట్టాల పంపిణీపై ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. దశాబ్ద ఉత్సవాలను జూన్ నుండి 22వ తేదీ వరకు 21 రోజులపాటు గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయిలలో నభూతో నా భవిష్యత్తుగా సాధించిన వియాల పట్ల సాంస్కృతిక ప్రసాదం కార్యక్రమాలు నిర్వహించాలని సీఎం సూచించారు. మంత్రులను, ఎమ్మెల్యేలను, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతం చేయాలని, వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి విస్తృత స్థాయి చర్చ జరిపారు. నెలరోజుల ముందే సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి, రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహాన్ పాల్గొన్నారు.

# నేడు మిర్యాలగూడలో మంత్రుల పర్యటన



సభావేదికను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు



ఎన్‌ఎస్‌పి క్యాంపులో ఏర్పాటు చేసిన సభావేదిక

## ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ క్రైం, మే 25 ప్రభాతవార్త : పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు, శంకుస్థాపనలకు ఈనెల 26న మిర్యాలగూడ నియోజకవర్గానికి విచ్చేయుచున్న తెలంగాణ రాష్ట్ర వైద్య అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిల పర్యటనను విజయవంతం చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండలకేంద్రంలో ప్రారంభించనున్న వేములపల్లి గ్రామపంచాయతీ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్‌పి క్యాంపు మైదానంలో నిర్వహించనున్న అత్మీయ సమ్మేళన సభ వేదిక స్థలాన్ని ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరిశీలించారు. అన్ని సౌకర్యాలతో సభకు భారీ ఏర్పాటు చేస్తున్నారు. మంత్రుల పర్యటన విజయవంతం చేసేందుకు మిర్యాలగూడ ప్రధాన కూడళ్లు, రామచంద్రగూడెం బైపాస్ నుండి రాజీవ్‌చౌక్, బస్టాండ్, రైతుబజార్, ఎన్‌ఎస్‌పి క్యాంపు అత్మీయ సమ్మేళనం సభ వరకు భారీ కటౌట్లు, ప్లెక్సీలు, గులాబీ తోరణాలు, జెండాలతో పలువురిని అకర్షించే విధంగా ఏర్పాటు చేశారు. అంతకు ముందు సభ వేదిక ఏర్పాట్లను ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్‌ఎస్ జిల్లా యువ నేత నల్లమోతు సిద్ధార్థ బిఆర్‌ఎస్ నాయకులు, శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపిపి చైర్మన్ చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షుఉ కరుణాకర్‌రెడ్డి, జెపిసి మాజీ చైర్మన్ మాలి ధర్మపాల్‌రెడ్డి, పుట్టల భాస్కర్, సర్పంచులు చిర్ర మల్లయ్యయాదవ్, చౌగాని బిక్షంగౌడ్‌తో పాటు దైద జాన్సన్‌లున్నారు.

# రెండవ రోజు కొనసాగిన న్యాక్ పరిశీలన



నార్కట్‌పల్లి , మే 25 ప్రభాతవార్త : గత ఐదు సంవత్సరాలలో జరిగిన కార్యకలాపాలను పరిశీలించి ఇచ్చే గ్రేడింగ్‌లో భాగంగా మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రెండవ విడత నేషనల్ అసెస్మెంట్ అక్రడేషన్ కైన్సిల్ సభ్యుల పర్యటన రెండవ రోజు కొనసాగింది. ఉదయం నుండే అన్ని శాఖల పనితీరును సూక్ష్మంగా పరిశీలించారు. ప్రక్రియలో భాగంగా క్రీడా మైదానాలను, స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను సందర్శించడంతో పాటు ఆ విభాగం యొక్క కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఇంతరవకు జరిగిన పోటీలు, సాధించిన ఫలితాలు వంటి విషయాలను అడిగి రికార్డు చేసుకున్నారు. విభాగం యొక్క పనితీరును మరింత మెరుగుపరచడానికి కొన్ని సలహాలు సూచించారు. ఇటీవలి ప్రారంభించిన యోగా తరగతులను పరిశలించి విద్యార్థులతో పాటు యోగా ఆసనాలను వేశారు. జాతీయ సేవా పదకం యొక్క కార్యక్రమాలను పరిశలించి జాతీయ స్థాయిలో , రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన ఈ విభాగంలో మరిన్ని వినూత్నమైన సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని సూచించారు. నూతనంగ ఆప్రారంభించిన సహాయం కౌన్సిలింగ్ సెంటర్‌ను సందర్శించి విద్యార్థుల అపసవ్య ధోరణులను అధిగమించే మనోధైర్యాన్ని ఇచ్చే ప్రణాళికలు సూచించారు. వీటితో పాటు వివిధ విభాగాలను పరిశలించి వాటి పనితీరును డాక్యుమెంటు రూపంలో సమర్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల వసతి గృహాలు మరియు హెల్త్ సెంటర్లను సందర్శించి అక్కడ సదుపాయాలను తనిఖీ చేశారు. ఐక్యూ ఏసి కార్యాలయాన్ని సందర్శించి తగు సూచనలను అందజేశారు. పూర్వ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో న్యాక్ బృందం వారు ముచ్చటించి అధ్యాపకులు మరియు అధికారుల పని తీరును, విద్యార్థుల తోడ్పాటు వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన పూర్వ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో కళాశాల ప్రాంగణం అంతా కోలాహలంగా మారిందని, పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకానలు నెమరవేసుకున్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్ తుమ్మా కృష్ణారావు, ఓఎస్‌డి అల్వాల రవి, అధ్యాపకులు, హెచ్‌ఓడిలు రేఖ, డా॥మద్దిలేటి , డా॥ఉపేందర్ రెడ్డి, డా॥ప్రేమ్ సాగర్, డా॥కొప్పుల అంజిరెడ్డి, డా॥ఆకుల రవి, ఐక్యూఏసి డైరెక్టర్ డా॥కౌతా శ్రీదేవి, కోఆర్డినేటర్ డా॥లక్ష్మీప్రభ, సరిత తదితరులు పాల్గొన్నారు.